# ఈయన ఎవరు?

సహోదరుడా, దీవించబడుదువు గాక. ప్రభువు యొక్క గృహమునకు రావడం చాలా ఆనందంగా ఉన్నది.

2 నేను కొంత కాలం క్రితం ఒక లేఖనాన్ని చదువుచుంటినని, నేను అనుకొనుచున్నాను, మరియు అది ఇట్లు చెప్పెను యేసు యెరూషలేమును సమీపించినప్పుడు, ఆ శిష్యులు వారి కన్నులెత్తి మరియు దూరాన్న ఆ పరిశుద్ధ పట్టణమును చూచిరి, మరియు వారు సంతోషించుచూ ఇట్లనుటను ప్రారంభించిరి, అదేమిటనగా, "ఇప్పుడు రాజ్యము పునరుద్ధరించబడును."

3 మరియు ఈ ఫలానా వ్యక్తి ఇటీవల పాలాస్తీనాను సందర్శించినదాని గూర్చి చెప్పుచుండెను, లేదా మాట్లాడుచుండెను, మరియు ఆయన చెప్పినది ఏమిటనగా ఇప్పుడు ప్రజలు, గత సంవత్సరంలో, ఎటువంటి ఒక చోటుకు వచ్చుచుండిరనగా, వారు ఆ లోయ నుండి పైకి వచ్చి మరియు ఆ మలుపు చుట్టూ చూడగా, అది యేసు మరియు ఆ శిష్యులు ఆ కాలములో ఉన్నటువంటి అదే దారియైయున్నది, మరి ఆ పట్టణమును వారు చూసినప్పుడు, వారు ఏడ్వటం మొదలుపెట్టిరి.

4 మీకు తెలుసా, ఆ దినములలో, రాజ్యము పునరుద్ధరించబడుతుందని, ఆ శిష్యులకు అనిపించుటకు, ఏదో ఉన్నది, అని—అని నేను నమ్ముచున్నాను.

5 మరియు ఇప్పుడు దాదాపు సమయమైనది. మరియు ఆ రాజ్యము మరలా పునరుద్ధరించబడుటకు దాదాపు సిద్ధముగా ఉన్నట్లు, ప్రజలపై అటువంటి అనుభూతి ఉండియున్నదని నేను నమ్ముచున్నాను.

6 మన ఆశీర్వదించబడిన కాపరి, మరియు దయగలవాడైన సహోదరుడు నెవిల్, ఈ ఆలయము వద్ద ఇంకొన్ని రాత్రులలో, రానున్న ఉజ్జీవ కూటముల కొరకు ప్రయత్నించుటను గూర్చి, దాని విషయమై ప్రార్థించుటను గూర్చి, ఇంతకుముందే నాతో మాట్లాడినాడు. మరియు అదొక ఆశీర్వాదకరమైన విషయముగా ఉంటుందని నేను అనుకున్నానని, నేను అతనితో చెప్పాను.

7 మీరు ఊరకే అనేక ఉజ్జీవములు కలిగియుండలేరు. మరియు చాలాసార్లు ఒక ఉజ్జీవమును గూర్చి మనము తప్పుడు అభిప్రాయమును కలిగియుంటాము. ఒక ఉజ్జీవము అనగా క్రొత్త సభ్యులను తీసుకువచ్చుట కొరకు కాదు, కానీ అది మనం ఇదివరకే కలిగియున్నదానిని ఉజ్జీవింపజేయుటకైయున్నది. మరియు నేను...

8 నేను దీనిని చెప్పుటకు ఇష్టపడుచున్నాను, ఎందుకనగా నేను దానిని నా హృదయాంతరంగము నుండి చెప్పుచున్నాను. అదేమిటనగా ఎంతో కాలంగా ఉన్నదానికంటే ఆలయము చుట్టూ ఒక భిన్నమైన అనుభూతిని నేను కనుగొనడం ప్రారంభమైనది, అది చాలా కాలం క్రితం ఉన్నటువంటి, ఒక లోతైన ఆత్మీయ స్పర్శయొక్క, ఒక—ఒక అనుభూతియైయున్నది; మరది స్థిరపరిచేదైయున్నది, మరియు అది ఒక నిజమైన పునాదిని కలిగియున్నది. మరియు దేవుడు ఈ చిన్న

సంఘమును ఆశీర్వదించునని నేను నమ్ముచున్నాను, మరియు...?...మరలా దానియొక్క శక్తిలో.

9 మరియు భవనము యొక్క పని కొనసాగుటను నేను చూస్తున్నాను, మరియు అదొక గొప్ప కార్యమని నేను తలంచుచున్నాను. ఏలయనగా తొందరగానో లేక ఆలస్యంగానో, వృద్ధులమైన మనము కవచమును తీసివేసి మరియు దానిని తిరిగి మన పిల్లలకు అందజేసి, మరియు ఆ బంగారపు మెట్లపై నడువబోవుచున్నాము.

10 ఇప్పుడు ఈ మధ్యనే, నేను యాభై సంవత్సరాల వయస్సు అనే, ఆ సగం-దూరపు గీతను దాటాను. నేను దానిని అసలు గ్రహించలేకున్నాను. క్రిస్ మైస్నర్ కొరకు కిరాణా సామాగ్రిని రవాణా చేస్తున్నప్పటి నుండి ఎంతో సమయము కాలేదని అనిపించుచున్నది, అది దాదాపు పద్దెనిమిది, పదహారు, పద్దెనిమిది సంవత్సరాల వయస్సప్పుడైయున్నది. అయితే ఎంతో గడిచిపోయినది. అది కేవలము ఇక్కడ మనకొక నిలవరమైన పట్టణము లేదని చూపించుచున్నది, అయితే ఒకటి రావలెనని మనము కనిపెట్టుచున్నాము. మరియు ఆ పట్టణానికి దేవుడే నిర్మాణకుడైయున్నాడు, మరియు అక్కడ ఎన్నటికీ అంతము ఉండదు.

11 ఈ ఉదయము, మాతృదినోత్సవము అను అంశముపై నేను మాట్లాడుచుండగా, తల్లిని నిజంగా ఆమెను, ముడతలతో, చంకకర్రలతో, లేదా ఒక పాత చక్రాల కుర్చీ, లేదా చేతి కుర్చీ, వీటన్నింటితో, మరియు ఆమె ప్రక్కన ఒక చిన్న పూలతొట్టితో, వృద్ధాప్యములో ఉన్నట్లు చూపించుటకు ప్రయత్నించుట లేదు గానీ; తల్లిని పునరుత్థానములో, తిరిగి ఆమెయొక్క యౌవ్వనములోకి పునరుద్ధరించబడి, ప్రకాశించుచు, నిలబడిన ఒక రాణివలె చూపించుచున్నాను. నేను నా తల్లి గురించి ఆ విధంగా ఆలోచించుటకు ఇష్టపడతాను. ఆమె ఈనాడు ఉన్నట్లు, వృద్ధురాలిగా ఆమె ఉండుటను గూర్చి ఆలోచించుటకు నేను ఇష్టపడను. వచ్చుచున్న దానిగూర్చి ఆలోచించుటకు నేను ఇష్టపడతాను. మరియు మీరు కూడా మీ తల్లుల గూర్చి ఆ విధంగానే భావించుదురని నేనెరుగుదును. ఆమె తన హృదయములో ఉన్న ప్రకారముగా మీరు ఆమె గూర్చి తలంచుదురు. అనేకమైన...కవి చెప్పినట్లు, "జీవితం ఆమెకి అంత సులువుగా ఏమీ లేదు, కానీ కేవలం మీ కొరకు ఏదైనా చేయడానికి, ఆమె మరలా దానంతటిని జీవిస్తుంది." కావున ఆమె నిత్యము మీతో జీవించగలుగునట్లు దేవుడు ఒక మార్గమును కలుగజేయబోవుచున్నాడు. కాబట్టి దాని విషయమై నేను ఆనందిస్తున్నాను.

12 నేను ఈ ఉదయం, ఈ ప్రకటనను ఎందుకు చేసానో, నాకు తెలియదు, అదేమనగా ప్రభువు చిత్తమైతే, ఈ రాత్రి నేను దీనిపై, మాట్లాడుదునని చెప్పాను: *ఈయన ఎవరు?* దానిని నేను ఎలా చేయుదునో నిశ్చయంగా నాకు తెలియదు. అయితే నేను దాదాపు ఒక గంట పది నిమిషాల క్రితం వరకు మధ్యాహ్నమంతా, ఇంటర్వ్యూలతో తీరికలేకయున్నాను, మరియు ప్రత్యేకమైన మరియు— మరియు అత్యవసర ఫోన్లు వచ్చియున్నవి. నేను వాటిని అందుకోలేకపోయాను.

13 మరియు మీరు డాక్టర్ శ్యామ్ కొరకు ప్రార్థించుటను కొనసాగించవలయునని నేను కోరుచున్నాను. అతడు—అతడు కోలుకుంటున్నాడు, మరియు మనము కృతజ్ఞులమైయున్నాము. మరియు డాక్టర్ బాల్డ్విన్ మరియు శ్రీమతి. బాల్డ్విన్ ఇరువురు కోలుకుంటున్నారు. వారు బాగవుచున్నారు.

14 ఈ మధ్యాహ్నము, మీ ప్రార్ధనా పట్టికలో ఒక క్రొత్త వ్యక్తిని పెట్టవలసిందిగా నేను కోరుచున్నాను. అది ఇక్కడ మందులు ఇచ్చేవాడైన, హ్యారీ లీస్. హ్యారీ నాయొక్క వ్యక్తిగత స్నేహితుడు. మరియు నాకతడు తెలిసినంతవరకు, ఈ మధ్యాహ్నము, అతని ఆత్మ రక్షణ కొరకు తన సహోదరుడు ప్రార్థన విన్నపమును చేయువరకు, అతడొక క్రైస్తవుడని నేను అనుకున్నాను. సహోదరుడు మైక్ ఈగన్ తీసుకొని వచ్చెను...ఇక్కడున్న మన ధర్మకర్త, ఆ వార్తను తీసుకువచ్చెను. మరియు ఆ ఆసుపత్రిలో, హ్యారీ ఒక తీవ్రమైన పరిస్థితిలో ఉన్నాడు. అతడు నా గూర్చి అంతగా ఆలోచించాడని నాకు తెలియదు; కానీ, ఈ మధ్యాహ్నము, అతడు తన సొంత సంఘకాపరిని, లేదా అతడు ఎక్కడికైతే వెళ్తాడో ఆ సంఘముయొక్క కాపరిని త్రోసివేసి, మరియు అతనిని చూచుటకు నన్ను రమ్మని కోరెను. మరియు నేను వెళ్ళి అతడిని చూడగోరుచున్నాను. కావున, హ్యారీ కొరకు ప్రార్థించండి.

15 ఈ రాత్రి, జార్జియ నుండి, నా స్నేహితులైన, సహోదరుడు వెల్ష్ మరియు అతని కుటుంబము, ఇక్కడ ఉన్నారని గుర్తించుటను బట్టి, మనము ఇక్కడ ఆనందించుచున్నాము. నాకు తెలియనటువంటి, ఇతర సందర్శకులను కూడా, నేను చూచుచున్నాను, బహుశా ఈ ఉదయమున వారు ఇచ్చట ఉండియుందురు.

16 నేను పొరబడనియెడల, ఆరిజోనా, ఫీనిక్స్ నుండి, అచ్చట వెనుక సహోదరుడు మరియు సహోదరి ఎల్మర్ కాలిన్స్ లను నేను చూచుచున్నాను. ఓ, నీవు మారలేదు. నీవు నీ రైలు రోడ్డు దుస్తులను ధరించి, మరియు—మరియు పట్టాల మీద నుండి వచ్చుచునట్లుగా కనిపించుచున్నది. మరియు తిరిగి గృహమునకు స్వాగతం! ఇక్కడ ఉండమని నేను మిమ్మల్ని అడగలేను, ఎందుకనగా ఎంతో చక్కగా ఉన్న, చూడండి, ఒక మెరుగైన స్థలాన్ని మీరు కనుగొన్నారు, అది ఫీనిక్సు. ఏదో ఒక రోజు, స్వయంగా నేను, అక్కడ నివసించడానికి ఇష్టపడతాను.

17 మరియు పిదప అక్కడ, చర్చి ఆఫ్ గాడ్ కి చెందిన, సహోదరుడు స్మిత్ ని, నేను ఇక్కడ చూచుచున్నాను. సహోదరుడా స్మిత్, ఒక దినమున, లేదా నిన్న మధ్యాహ్నం, ఆలస్యంగా, నీ చిన్న పుస్తకము, అది నాకు ఇవ్వబడినది. నేను ఇంకా దానిని చదువలేదు, కానీ నీవు దానిని వ్రాసావని నాకు తెలిసినంతవరకు, నిశ్చయంగా నేను దానిని అంగీకరిస్తాను. అది నిజమైన, సత్యమైన లేఖనమై ఉండవలసియున్నది. దేవుడు నిన్ను దీవించును గాక. మరియు అది విజయవంతమవ్వాలని నేను ఆశిస్తున్నాను.

18 ఇంకా ఇతరులు అనేకుల గూర్చి, నేను చెప్పగలను. ఈ ఆలయము వద్ద మీ అందరికి స్వాగతం. మరియు ఈ ఉదయం, సహోదరి స్ట్రికర్ పాడినటువంటి, “ఆయన కిటికీ కంతగుండా, ఆమెను చూచుచున్నాడు,” అను ఆ పాటను నేను ఆనందించాను. ఇక్కడున్న నా మెనోనైట్ సహోదరులు, వారిని ఇక్కడ కలిగియున్నందుకు ఆనందంగా ఉన్నది. మరియు, ఓ, మీ అందరినీ! ఇచ్చట ఒక స్నేహితుడు, ఇల్లినాయిస్ కు చెందినవాడని, నేను నమ్ముచున్నాను, అతని కుమారుడు వెనుక రికార్డింగులను తీసుకొనుచున్నాడు, వారిని మరలా కలిసే అవకాశం వచ్చినది. మరియు అనేక మంది, నేను...నేను మీ పేరు చెప్పనియెడల నేను మిమ్మల్ని తక్కువ చేయుచున్నానని అనుకోకండి, అయితే నేను మాత్రం మీ అందరిని స్వాగతిస్తున్నాను.

19 ఇప్పుడు ఈ రాత్రి మనము, ఒక లేఖన పాఠము కొరకై, మత్తయి సువార్త 21వ అధ్యాయము నుండి, 1వ వచనం మొదలుకొని, 11వ వచనమును కలుపుకొని క్రింది వరకు చదువుదాము.

*మరియు వారు యెరూషలేమునకు సమీపించి, వారు వచ్చి, మరియు ఒలీవ కొండ దగ్గర ఉన్న, బేత్పగేకు వచ్చినప్పుడు, యేసు ఇద్దరి శిష్యులను పంపెను,*

*మీ యెదుటనున్న గ్రామమునకు వెళ్ళుడి, వెళ్ళగానే కట్టబడియున్న ఒక గాడిద, మరియు దానితో పాటు గాడిదపిల్లయు మీకు కనబడును: వాటిని విప్పి, మరియు వాటిని నా యొద్దకు తోలుకొని రండి.*

*మరియు ఎవడైనను మీతో ఏమైనను అనిన యెడల, అవి ప్రభువునకు కావలసియున్నవని మీరు చెప్పవలెను, వెంటనే అతడు వాటిని తోలి పెట్టునని చెప్పి వారిని పంపెను.*

*ప్రవక్తవలన, చెప్పబడినది నెరవేరునట్లు, ఇదంతయు జరిగెను,*

*అదేమనగా...ఇదిగో నీ రాజు సాత్వికుడై...గాడిదను, భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడని సీయోను కుమార్తెలతో చెప్పుడి అనునది.*

*మరియు శిష్యులు వెళ్ళి, యేసు తమకాజ్ఞాపించిన ప్రకారము చేసి,*

*మరియు ఆ గాడిదను, దాని పిల్లను తోలుకొనివచ్చి, వాటిమీద తమ బట్టలు వేయగా, ఆయన బట్టలమీద కూర్చుండెను.*

*మరియు జనసమూహములోను అనేకులు తమ బట్టలు దారిపొడుగున పరచిరి; మరియు కొందరు చెట్లకొమ్మలు నరికి, మరియు దారిపొడుగున పరచిరి.*

*మరియు జనసమూహములలో ఆయనకు ముందు వెళ్లుచుండినవారును, వెనుక వచ్చుచుండిన వారును, దావీదు కుమారునికి జయము: ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక; సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు వేయుచుండిరి.*

*మరియు ఆయన యెరూషలేము లోనికి వచ్చినప్పుడు, పట్టణమంతయు, ఈయన ఎవరో, అని కలవరపడెను?*

*మరియు జనసమూహము, ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసు అని చెప్పిరి...*

ప్రార్థనకై మన తలలు వంచుదాము.

20 ఓ ప్రభువా, మేము ఆ దినములలో జీవించినట్లైతే, మేము ఏమి చెప్పియుందుమోనని మేము ఆశ్చర్యపోవుచున్నాము. అయితే మేము ఆయన రాకడ కొరకు ఎదురుచూచుచున్నట్టి, ఒక గొప్ప దినములో మేము జీవించుచున్నాము. మరియు మేము సిద్ధపరచుకొనుచుండగా, ప్రభువా, మా హృదయములను సిద్ధపరచుకొనుచుండగా, మరియు గృహములో మరియు విదేశాలలో రెండిటిలోను, కోతకాల పంటపొలముల నుండి మేము

పోగుచేయగల పనలన్నిటినీ తీసుకువచ్చుచుండగా, ఎక్కడైతే ఏ పాపము లేదా మరణము యొక్క ఏ సూచన ప్రవేశింపనట్టి, ఆయన యొక్క స్వంత శరీరము వంటిదైన ఒక మహిమా శరీరములోనికి, మా ఈ పాత నశించిపోయే శరీరాలను రూపుదిద్దుటకు మరియు మార్చుటకు, మహిమయొక్క ప్రవేశ ద్వారము నుండి, ఆయన ఒక తెల్లని గుఱ్ఱము మీద స్వారీ చేయుచు వచ్చుటను మేము చూసే ఆ సమయమును గూర్చి, ఆలోచించుచు మరియు ఎదురుచూస్తున్నాము. మరియు ఆయన ఉన్నట్టుగానే మేము ఆయనను చూచెదము, మరియు రానున్న కాలములన్నిటిలో ఆయనను ప్రేమించుచూ, మరియు జీవించెదము.

21 ఈ సంఘము కొరకు మరియు దానియొక్క కాపరి కొరకు, మరియు ధర్మకర్తలు మరియు సంఘపెద్దల కొరకు, మరియు ఇక్కడికి వచ్చే ప్రతియొక్కరి కొరకు; మరియు మా ద్వారముల వద్ద నున్న సందర్శకుల కొరకు, అనగా వేరే దొడ్డికి చెందిన, ఒకే రకం గొర్రెల మంద కొరకు నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. ఈ రాత్రి నీ సన్నిధి చేత, నీవు వారిని ఆశీర్వదించవలెనని, మేము అడుగుచున్నాము.

22 మరియు నీ వాక్యముపై మమ్మల్ని పోషించండి, తద్వారా మేము ఈ రాత్రి, ఇక్కడి నుండి, ఎన్నడూ లేనటువంటి ఉత్తమమైన క్రైస్తవులముగా మేము ఉండాలనే నిర్ధారణతో వెళ్ళుదుము గాక. మా హృదయములో ఒక క్రొత్త నిరీక్షణతో, మరియు ఆనందముతో, ఆయన రాకడ కొరకు ఎదురుచూస్తూ మేము వెళ్ళుదుము గాక.

23 అనుకోకుండా మా మధ్యన ఎవరైనా, వ్యాధి మరియు బాధలతో ఉన్నయెడల, వారి కొరకు ప్రార్థించడం మేము మరచిపోకుందుము గాక. వారు...ఈ రాత్రి ఎక్కడైతే మేము ఆరాధించడానికి కూడుకున్నామో, అట్టి, ఈ భవనంలోనికి వచ్చుచున్నారు, లోపలికి వచ్చుచున్న, వ్యాధిగ్రస్తులు, వారు బాగయి బయటకి వెళ్ళుదురు గాక.

24 ఇండ్ల దగ్గర మరియు ఆసుపత్రులలో కోలుకుంటున్నవారి కొరకు, మరియు బాధతో, పడకలమీద ఉన్నవారి కొరకు మేము అడుగుచున్నాము. ఓ దేవా, నీ కనికరము వారిని చేరుకోవలసిందిగా, మేము ప్రార్థించుచున్నాము.

25 ఈ రాత్రి, భిన్నాభిప్రాయము గలవారి కొరకు, రుచి చూసి ఇంకను ప్రభువు ఉత్తముడని తెలుసుకొననివారి కొరకు, దేవుని చేత ప్రేమించబడటం అంటే ఏమిటో తెలియనివారి కొరకు మేము ప్రార్థించుచున్నాము. వారు అసలు దేనిని కోల్పోవుచున్నారో వారికి అర్థం కావడంలేదు. ఓ దేవా, ఏదైనా రేడియో ప్రసారం ద్వారానో, లేదా ఏదో విధంగా, వారి హృదయాలను తాకుము, మరియు కృపా ద్వారము మూసివేయబడి వారు వెలుపల ఉంచబడి కనికరము లేకుండా న్యాయ తీర్పులో నిలబడటానికిముందే, వారి భావోద్రేకములు నీ వైపుకు త్రిప్పబడునుగాక.

26 ప్రభువా, మాకు సహాయం చేయుము. ఇట్టి సంగతులను మేము ప్రభువైన యేసు నామములో ప్రార్థించుచున్నాము, మరియు ఆయన మహిమార్థమై మేము దీనిని అడుగుచున్నాము. ఆమేన్.

27 గేట్ల చుట్టూ ప్రజలు బాగా క్రిక్కిరిసి ఉన్నారు, మరియు వీధులు క్రిక్కిరిసిపోయాయి, మరియు కనీసం ప్రజలు పడుకోవడానికైనా స్థలం

లేకుండెను. వారు మైదానం అంతటా, గోడ బయట ఉన్నారు, ఎందుకనగా ఇది పస్కా సమయమైయున్నది. మరియు ఈ సమయంలో, ఆరాధించడానికి ప్రపంచము యొక్క నలుమూలల నుండి ప్రజలు వచ్చెదరు. ఇది ఆ పస్కా గొర్రెపిల్ల వధించబడిన సమయమైయున్నది. మరియు ఆ...అది వారు ఐగుప్తు బంధకము నుండి, విడుదల పొందినదానిని సూచిస్తుంది. మరియు వారు ప్రతీ ఏటా, దీనిని పాటించారు. ప్రతి సంవత్సరం, ఈ గొప్ప పస్కా జరుగుతుంది. మరియు యూదా మతం యొక్క సంఘటనల్లో...లేదా అసాధారణమైన సమయాలలో ఇది ఒకటైయున్నది, ఎందుకనగా ఇది వారు విడుదల పొందిన సమయాన్ని సూచిస్తుంది.

28 ప్రజలందరూ దాని గూర్చి అనగా, వారు విడుదల పొందిన సమయాన్ని గూర్చి ఆలోచించుటకు ఇష్టపడతారు. ఈ రాత్రి, మనలో ప్రతియొక్కరము, మనం విడుదల పొందిన ఆ సమయంలోనికి ఎట్లు వెనక్కి వెళ్ళగలము కదా! దాని అర్థం మనకు ఏమైయున్నది కదా!

29 నా స్వంత అనుభవములో, దేవుని తాకుటకు నా పేద పసి హృదయం ఎంతగా ఆరాటపడిందో నేను జ్ఞాపకము ఉంచుకోగలను. నేనిట్లు తలంచాను, "ఓ, నేను అక్కడికి వెళ్ళి మరియు ఆయన తలుపు తట్టి, మరియు కొద్దిసేపు ఆయనతో మాట్లాడగలిగితే చాలు!" మరియు, వాస్తవానికి, మీకు నా కథ తెలుసు. నేను ఆయనతో మాట్లాడలేను గనుక, నేనొక కాగితమును మరియు పెన్సిలును తీసుకొని, మరియు ఆయనకు ఒక ఉత్తరం వ్రాయబోవుచున్నాను. మరియు ఆయన అడవులలో నివసిస్తాడని నేను ఎరుగుదును, ఎందుకనగా అడవులలో ఆయన మాట్లాడుటను నేను వినియున్నాను, మరియు ఆయన కదలికను నేను చూసియున్నాను. మరియు నేను వేటాడునప్పుడు లేదా చేపలు పట్టేటప్పుడు నేను వెళ్ళునట్టి బాగా తెలిసిన, ఒక——ఒక ఫలానా దారి ఉండియున్నది. నేను ఇట్లు తలంచాను, "దానికి శ్రీ. యేసు అనే చిరునామా వ్రాసి, మరియు నేను కేవలం దానిని ఆ చెట్టుకి తగిలిస్తాను." నా హృదయంలో నుండి ఆ భారము తొలగునట్లు కేవలం ఏదో ఒక విధంగా చేస్తాను.

30 ఓ, ఆ రాత్రి, సుదూరాన్న! నేను నా వయస్సును మర్చిపోవచ్చును, నా పేరును సైతం నేను ఎప్పుడైనా మర్చిపోవచ్చును, కానీ పాపము నుండి ఆయన నన్ను విడిపించిన ఆ ఘడియను మాత్రం నేనెన్నడూ మర్చిపోలేను. నా అంతరంగములో, ఏదో జరిగినది, అది ఆ గొప్ప చీకటి ఘడియలలో నాకు సహాయము చేసినది. నేను విడుదల పొందిన ఘడియ అది, పాపభారము నన్ను విడిచిపెట్టినది, మరియు నేనొక నూతన వ్యక్తినయ్యాను. మరి అప్పటినుండి, నేను క్రీస్తుయేసులో ఒక నూతన సృష్టినైయున్నాను.

31 మరియు ఈ యూదులు, వారు, ప్రతీ సంవత్సరం అక్కడికి వస్తారు. మరియు ఆ ఆలయం లోపల ఒక——ఒక ఊట ఉండియున్నది. మరియు వారు ఆ——ఆ రొట్టెను, మరియు చేదు మొక్కలను, మరియు ఆ గొర్రెపిల్లను తీసుకొని, మరియు ఆలయములో ఈ ఊటయొద్ద నుండి త్రాగిరి. మరియు దేవుడు వారిపట్ల దయ చూపించినందుకు వారు కలిసి ఆనందించిరి. కావున, ఇది పస్కా సమయమైయ్యుండగా, మరియు అది కేవలం పస్కా మాత్రమే కాదు గానీ, అదొక ప్రత్యేకమైన పస్కాయైయున్నది.

32 మీకు తెలుసా, కొన్నిసార్లు మనం ఆలయానికి వెళ్తాము మరియు...మనం ఎప్పుడూ వెళ్ళడానికి ఇష్టపడతాము, అయితే ఏదో ప్రత్యేకమైనది జరుగునట్టి కొన్ని సమయములు ఉంటాయి.

33 మరియు ఇది అటువంటి సమయాలలో ఒకటైయున్నది. సరిగ్గా ఈనాడు ఉన్నట్లుగానే, అంతటా ఎదురుచూపుతో నిండియున్నది. ఆయనను ప్రేమించినవారి కళ్ళు అన్నియు ఆయన ఆ ద్వారములోనికి వచ్చుట కొరకు ఎదురుచూస్తున్నవి.

34 మరియు ఆయనను ప్రేమించువారు ఆయన కొరకు ఎదురుచూస్తున్నారు గనుక, ఆ విధంగా ఈనాడు అదొక గొప్ప విషయమని నేను నమ్ముచున్నాను. అంతయూ ఎదురుచూపుతో నిండియున్నది.

35 మనం, ఈ దినమున జీవిస్తుండగా, వాస్తవానికి భూమి, ఒక గొప్ప మందు పాతర వలె మారిపోయినది. మరియు విజ్ఞాన శాస్త్రం మనకు ఇట్లు చెప్పుచున్నది, "అర్ధరాత్రికి కేవలం మూడు నిమిషములే." మరియు మీరు చదువుచున్నారనే నిశ్చయతను నేను కలిగియున్నాను, నేను, ఒక దినమున చెప్పినట్లు, ఆ సైన్యంలోని ఈ సైన్యాధ్యక్షుని యొక్క ఆ కథ, ఇట్లు, చెప్పెను, "ఇంకొక యుద్ధము జరిగిందంటే, అది కేవలం రెండు లేదా మూడు నిమిషాలు మాత్రమే ఉంటుంది." ఆ పాత కాలపు పోరాటాలు, మరియు తుపాకులు పేల్చటాలు, మరియు గుంటలు త్రవ్వడాలు, అవన్నీ అయిపోయినవి. తరువాతి యుద్ధం రెండు లేదా మూడు నిమిషాలు మాత్రమే ఉంటుందని వారు చెప్పుచున్నారు. ఏదో ఒక రోజు, ఎవరో ఒక మతిస్థిమితం లేని వ్యక్తి తన మూత ఊడదీసి మరియు ఆ బాంబులలో ఒకదానిని పేల్చివేయును. మరియు వారట్లు చేసినప్పుడు, తిరిగి దానిని పేల్చుటకు, అన్నిచోట్లా, మనము భద్రతా దళములను కలిగియున్నాము. ప్రపంచము దానిని అసలు తట్టుకోలేదు.

36 ఏదో జరగనైయున్నదని ఆ పస్కా వద్ద ప్రతియొక్కరికి తెలుసు, కానీ అసలు అది ఏమిటన్నది వారికి తెలియదు.

37 మరియు ఈనాడు అది ఆ విధంగానే ఉన్నది. ఏదో జరగనైయున్నదని దాదాపు ప్రతియొక్కరికి తెలుసు. అది అందరికీ తెలియును. మీరొక పాపితో మాట్లాడవచ్చు, మీరొక వర్తకుడితో మాట్లాడవచ్చు, మీరు ఎవరితోనైనా మాట్లాడవచ్చు, మరియు, ఓ, ప్రపంచానికి ఇది అటువంటి ఒక విశ్రాంతి లేని సమయమైయున్నది.

38 అయితే ఆయన రాకడ కొరకు ఎదురుచూస్తున్న ఒక పురుషునితో లేదా ఒక స్త్రీతో మీరు మాట్లాడవచ్చు, మరియు వారి ముఖము మీద, ఆ మహిమ ప్రకాశిస్తుంది. వారు ఆ గొప్ప సంఘటన కొరకు ఎదురుచూస్తున్నారు. కావున మరలా అంతటా, ఏదో జరగనైయున్నదను ఎదురుచూపుతో నిండియున్నది. ఏమి జరగబోతుందని లోకానికి తెలియదు, కానీ జీవముగల దేవుని సంఘమునకు ఏమి జరగబోతుందో తెలుసు. త్వరలోనే ఆ బూర మ్రోగుతుందనియు, మరియు ఒక తెల్లని గుర్రముపై స్వారీ చేయుచూ, మహిమలోనుండి, ఆయన రావడాన్ని మనం చూస్తామనియు వారు ఎరుగుదురు, మరియు పరలోక సైన్యములు ఆయనను వెంబడించుచుండును. మరియు

క్రీస్తునందున్న మృతులు ఎత్తబడతారు మరియు ఆకాశములో ఆయనను కలవడానికి కొనిపోబడతారు. దాని కొరకే మనం ఎదురుచూస్తున్నాము. దాని కొరకు మనం ఆకాంక్షిస్తున్నాము.

39 మరియు మనము ఈ ఉదయము దాని గూర్చి మాట్లాడినటువంటి, ఆ తల్లుల ఆత్మలు, మరియు అటువంటివి, సరిగ్గా దేవునియొక్క బలిపీఠము క్రింద, ఇట్లు కేకలు వేయుచున్నవని మనకు చెప్పబడినది, "ప్రభువా, ఎంతకాలము? ఎంతకాలము?" నీవు ఆమెను చూడాలని కోరుకునేంతగానే అమ్మ నిన్ను చూడాలని కోరుకుంటుంది. మరియు మనం వారిని కలుసుకోవాలని కోరుకున్నట్లే మన ప్రియులు కూడా మనల్ని కలుసుకోవాలని కోరుకుంటారు.

40 ఆయన వచ్చినప్పుడు, అది ఎటువంటి ఒక పునఃకలయికగా ఉంటుంది! మన ప్రియులను కలుసుకొని మరియు వారిని వారి పునరుత్థానపు శరీరములో చూచుటకు, మరియు మహిమపరచబడి, మరియు పునరుత్థాన వారసులతో చుట్టూ నడుచుచూ, అది సాత్వికంగా మరియు మృదువుగా ఎట్లు మారినదని, వారి గుణలక్షణాలను, గమనించుచుందుము. మరియు అదొక బడాయిగా మరియు అల్లరిగా, మరియు దూకుడుగా మరియు కుదిపినట్లుగా ఉండదు, ఏలయనగా కలిసి జీవించడానికి మనము పూర్తి నిత్యత్వమును కలిగియుంటాము.

41 ఓ, మనం జీవిస్తున్న ఈ గొప్ప ఉద్రిక్తత కాలంలో, అసలు దేనికీ సమయం లేదు, కేవలం ఎక్కడం, మరియు కుదపడం, మరియు లాక్కోవడం, అంతెందుకు, ఇదొక భయంకరమైన దినము.

42 పిదప, ఏదో జరగడానికి వారు వేచియుండగా, వారిలో చాలామంది పస్కాలో ఆయనను అసలు చూడలేకపోవడం చాలా బాధకరమైన విషయమైయున్నది. అయినను, ఏదో జరగనైయున్నదని వారికి తెలియును, మరి అయిననూ వారు ఆయనను చూడలేకపోయారు.

43 ఆ ప్రకారమే ప్రభువు యొక్క రాకడలో జరుగును. ఏదో జరగనైయున్నదని ఎరిగియున్న, ఎందరో విశ్రాంతి లేని ప్రజలు, ఈనాడు ఉన్నారు, కానీ వారు—— వారు ఆయనను ఎన్నడూ చూడరు. ఏలయనగా ఆయన అర్ధరాత్రి యొక్క నిశ్శబ్దంలో వచ్చును, ఆయనను చూచుటకు ఆశతో ఎదురుచూస్తూ మరియు వేచియున్న ఆ చిన్న సంఘమును తీసుకొనిపోవుటకైయున్నది. ఆయన వచ్చి మరియు తీసుకొనిపోయేది వారినేయైయున్నది. సంఘము మహిమలోనికి వెళ్ళిపోయేంతవరకు ఈ లోకములో అందచందాలపై జీవిస్తూ, మరియు ఈ లోకపు కార్యములపై, తమ ఆత్మలను పోషించుకుంటున్న చాలామందికి, ఏమి జరిగినదో అసలు తెలియదు, ఏలయనగా ఆయన రాత్రి వేళ దొంగవలె వచ్చి మరియు వారిని తీసుకొనిపోవును. కావున మనం తిరిగి మరలా అదే చోటుకు వచ్చియున్నామని మనం చూడగలము. ఇప్పుడు మనం కనుగొంటాము, అదేమిటనగా, ఈ ఎదురుచూపులు, దేవుడు వచ్చేది ఎవరి దగ్గరకనగా... లేఖనములన్నిటిలో, అది ఆ విధంగానే ఉండియున్నది. వారు...ఆయన ఎప్పుడూ తన కొరకు కనిపెట్టుకొనువారికే, ఎల్లప్పుడూ ఆయనను చూడగోరుచున్న వారికే ప్రత్యక్షమౌతాడు. మరియు నిశ్చయంగా ఈ రాత్రి మన హృదయాలపై ఉన్న ఆశ అదేనని నేను అనుకొనుచున్నాను.

44 ఇది దాదాపు ఆరు నెలల క్రితం, అని నేను అనుకొనుచున్నాను, నేను కొంతమందికి సాక్ష్యమిచ్చుచుంటిని. మరియు నేను ఇట్లన్నాను, "ఓ, ఏ సమయంలోనైనా ఆయన రావచ్చు, అన్నదాని గూర్చి ఆలోచిస్తేనే!"

45 మరియు నేను దానిని చెప్పుటకు కారణమేదనగా, నేను సహోదరుడు బోస్వర్త్ గురించి మాట్లాడుచుంటిని. ఆయన చనిపోవుచున్నాడని మేము విన్నప్పుడు, ఆ వృద్ధుడైన పరిశుద్ధుని నేను చూచుటకు వెళ్ళినప్పుడు, ఎనభైకు-పైచిలు సంవత్సరాల వృద్ధుడు, అతడు చనిపోవుటకు ముందు అతణ్ణి చూడాలని... నేను మరియు నా భార్య అక్కడికి వెళ్ళుచున్నాము. నేను కేవలం అతనికి ఒకటి చెప్పవలసియున్నది. పరిశుద్ధులు మహిమలోనికి ప్రవేశించుచున్నప్పుడు నేను వారిని చూడటానికి ఇష్టపడతాను, మరియు నేను నేను అతణ్ణి చూడాల్సివచ్చెను. మరియు మేము అత్యంత వేగముగా వెళ్ళాము.

46 అయితే నేను అక్కడికి వెళ్ళి, మరియు ఆ ద్వారములోనికి పరుగెత్తినప్పుడు, ఆ వృద్ధ మూలపురుషుడు ఒక చిన్న మూలన పడుకొనియున్నాడు. నేను రావడం చూసినప్పుడు అతడు తన తలను పైకెత్తాడు. చర్మము క్రిందకు వ్రేలాడుతూ, తన బలహీనమైన, వృద్ధ చేతులు వ్రేలాడబడియున్నవి. మరియు అతడు నా కొరకు తన చేతులను చాచాడు. మరియు నేను అతని మెడ మీద పడి హత్తుకొని మరియు ఇట్లు కేకవేసాను, "నా తండ్రీ, నా తండ్రీ, ఇశ్రాయేలుయొక్క రథములు, మరియు రౌతులు నీవే," ఏలయనగా అతడొక పరిశుద్ధుడైన, దైవజనుడైయున్నాడు.

47 మరియు నేను ఇట్లన్నాను, "సహోదరుడా బోస్వర్త్, నేను నిన్ను ఒకటి అడుగగోరుచున్నాను. నీవు బాగవుతావని నీవు నమ్ముచున్నావా?"

అతడు ఇట్లు చెప్పాడు, "ఓ, నేను అసలు అనారోగ్యంతోనే లేను."

నేను అన్నాను, "సరి, మరి విషయం ఏమిటి?"

48 అందుకతడు ఇట్లన్నాడు, "నేను గృహమునకు వెళ్ళుచున్నాను." ఇంకా అతడిట్లన్నాడు, "నేను అలసిపోయాను, మరియు నేను క్షీణించిపోయాను. మరియు నేను కేవలం గృహమునకు వెళ్ళగోరుచున్నాను."

49 నేను ఇట్లన్నాను, "అలాగైతే నీవు మరణమగుచున్నావని నీవు గ్రహించితివా?" నేనింకా ఇట్లన్నాను, "నేను నిన్ను ఒకటి అడుగగోరుచున్నాను. ఆ వెనుక దాదాపు డెబ్బై-సంవత్సరాల పరిచర్యలో, నీ యొక్క అత్యంత మహిమకరమైన నిమిషము ఏమిటి? అయ్యా, నీవు నాతో మాట్లాడి, మరియు ఇది నీ అత్యంత గొప్ప ఘడియ అని నీవు లెక్కించగలుగునట్లు, మార్గమంతటిలో, నీవు ఏ అనుభవమును పొందుకున్నావో నాకు చెప్పగలవా."

50 నేను ఆయన వయస్సును చూసేవరకు జీవించెదను, ఆ కళ్ళజోడు మీదుగా, ఆ నల్లని కళ్ళు నన్ను చూడగా, నేను ఎప్పటికీ మరచిపోలేను. అతడిట్లు చెప్పెను, "నా ప్రియ సహోదరుడా, నా జీవితంలో గొప్ప క్షణము ఇదేయైయున్నది. సరిగ్గా ఇప్పుడున్న ఈ సమయం కన్నా ఏమాత్రమైన మహిమకరమైన సమయం ఏదైనా ఉండుటను గూర్చి నేను తలంచలేను."

51 నేను అతని ముఖంలోకి చూసి, మరియు నేను ఇట్లన్నాను, "అయ్యా, నీవు చనిపోవుచున్నావని నీకు అసలు తెలియునా?"

52 అతడు ఇట్లనెను, "సహోదరుడా బ్రెన్హామ్, ఆయన ఆ ద్వారము తెరచుకొని మరియు వచ్చి, ఆయనతో పాటు నన్ను గృహమునకు తీసుకువెళ్ళుటకు, ప్రతీ నిమిషం ఎదురుచూస్తూ నేనిక్కడ ఉన్నాను." చనిపోయే విధానం అదైయున్నది. ఆ విధంగా వెళ్ళవలసియున్నది.

53 మరియు మీకు తెలిసినట్లు, అది, అతను చనిపోవుటకు దాదాపు రెండు గంటల ముందు...అతడు, రెండు రోజులుగా, కోమాలో ఉండియున్నాడు. మరియు అతడు స్పృహలోనికి వచ్చినప్పుడు, అతడు గదిలో పైకిలేచి, మరియు తన భార్యతో మాట్లాడనారంభించెను. పిదప, అకస్మాత్తుగా, అతడు ప్రకాశవంతముగా కనిపించాడు. మరియు నలభై లేదా యాభై ఏండ్ల క్రితం చనిపోయిన, తన స్నేహితులతో, ఒక గంట లేదా అంతకన్నా ఎక్కువసేపు, అతడు కరచాలనం చేసాడు, వారు తన సంఘములో మార్చబడినవారు. తన తల్లితో మరియు తన తండ్రితో కరచాలనం చేసాడు. అతడు...తన శరీరము నుండి ప్రాణము విడిచి పోయేవరకు, దిండుమీద పడుకొని, మరియు ప్రభువైన యేసు చేతుల్లో నిద్రలోనికి వెళ్ళాడు. ఆయనను సేవించునట్టిది, ఆయనకై ఎదురుచూచునట్టిది ఏదియు లేదు.

54 మరియు నేను ఈ వ్యక్తితో దీని గూర్చి మాటలాడి, మరియు ఆ అనుభవమును చెప్పుచుండగా, నేను ఇట్లు అన్నాను. నేను ఇట్లు చెప్పాను, "అయ్యా, ఓ, మనం ఆయనను చూసినప్పుడు అది మహిమకరముగా ఉండదా? ఓ, ఆయన ఈ దినమే వచ్చినచో!"

అతడు ఇట్లు చెప్పెను, "సహోదరుడా బ్రెన్హామ్, ప్రజలను ఆ విధంగా భయపెట్టకుము."

"నీ ఉద్దేశ్యం ఏమిటి?" అని నేను అన్నాను.

55 అతడు ఇట్లు చెప్పెను, "ఓ, లోకము వస్తుందని, లేదా క్రీస్తు వస్తున్నాడు అని ప్రజలకు చెప్పడానికి ప్రయత్నించవద్దు. అది వారికి ఆందోళన కలిగిస్తుంది."

56 "ఓ," నేను అన్నాను, "కాదు. మీరు నన్ను క్షమించాలి. ఆయన కొరకు ఎదురుచూస్తున్న వారికి, అది వారు వినగలిగే అత్యంత మహిమకరమైన వార్తయైయున్నది, అదేమిటనగా తన సంఘమును తీసుకొనిపోవుటకు యేసు దాదాపు బ్రద్దలు చేసుకొని రాబోవుచున్నాడు." వృద్ధాప్యం యౌవ్వనంలోనికి మార్చబడును. దుఃఖమునకు బదులు ఆనందము ఇవ్వబడును. మరణమునకు బదులు జీవము ఇవ్వబడును. మర్త్యత అమర్త్యతకు, మార్చబడుతుంది. ఓ, ఆయన వస్తాడని తెలుకోవడమన్నది, ఎటువంటి క్షణమోగదా!

57 వారు ఆయన కొరకు ఎదురుచూస్తుండిరి. ఆయన వస్తాడని వారు అనుకున్నారు. మరియు ఆయన వచ్చినప్పుడు, రెండు వర్గాలు ఉండుటను మనం కనుగొన్నాము. ఒక గుంపు ఆయన కొరకైయున్నది, మరియు ఒకటి ఆయనకు వ్యతిరేకంగా ఉన్నది.

58 మరియు ఈనాడు దానిని మనం అట్లే కనుగొంటాము. అదియే, ఆయన రాకడ, ఎల్లప్పుడూ ప్రజలను వేరుచేస్తుంది. ప్రతీసారి, మీరు యేసును కనుగొన్నప్పుడు, దానితో వ్యతిరేకించువారు చుట్టూ ఉండుటను మీరు కనుగొంటారు. అది సాతాను. మరియు, ఈనాడు, మనం దాని గూర్చి

ఆలోచించినప్పుడు, మనకు అంతగా మార్పు ఏమీ కనిపించదు. సరిగ్గా అట్లే ఉన్నది. ప్రజలు మారినారు, కానీ ప్రజల యొక్క ఆత్మ మారలేదు.

59 కావున చివరికి వారు ఆ గేటు బయటకు చూసి మరియు ఆ చిన్న, తెల్లని గాడిదపై స్వారీచేసుకుంటూ, ఆయన రావడాన్ని చూసినప్పుడు, "పరలోకరాజ్యము వచ్చియున్నది!" అని ఆ——ఆ శిష్యులు కేకలు వేయనారంభించుటలో, ఆశ్చర్యమేమీ లేదు. ప్రజలు ఆయనను కలవడానికి పరుగెత్తారు, మరియు యెరూషలేము అంతయు కుదిపివేయబడినది. దానిలో ఏదో విషయం ఉన్నది, యేసు వచ్చినప్పుడు, అది ఎల్లప్పుడూ కుదిపివేస్తుంది. మరియు ఆ పట్టణమంతయు కుదిపివేయబడినది. మరియు వారు——వారు దానిని దాచలేరు.

60 మరియు ఈ కుదుపు విషయమై ఆనాటి బోధకులు లెక్క చెప్పవలసియుండెను, ఎందుకనగా అది పస్కా పండుగ వద్దయైయున్నది. మరియు వారు ఇట్లు కేకలు వేసిరి, "ఈయన ఎవరు?" అంతయు నింపబడియుండగా, మరియు యెరూషలేముకు, ప్రభువైన యేసుయొక్క రాకడ, ఆ ప్రదేశాన్ని ఎదురుచూపులతో నింపివేసినది, ఏమి జరగబోతుందో ఆ బోధకులు తెలుసుకోవలసియున్నదన్నట్లు కనిపించినది. ఆ ప్రధాన యాజకుడు దానిని ఎరిగియుండవచ్చునేమో అన్నట్లు కనిపించినది. ఆ ఇతర యాజకులందరూ దానిని ఎరిగియుండవచ్చునేమో అన్నట్లు కనిపించినది.

61 మరియు ఈనాడు, అది ఎంతమాత్రము మారలేదు, ఎందుకనగా పరిశుద్ధాత్మ ప్రభువైన యేసుయొక్క రాకడను పరిచయం చేయుచున్నాడు. మరియు పరిశుద్ధాత్మ భూమి మీద విస్తరింపనారంభించగా, అంతటా, ఉజ్జీవపు మంటలు పెళ్ళుబికినవి, గొప్ప సూచనలు మరియు మహాత్కార్యములు జరిగినవి, స్వస్థతలు జరిగినవి, ప్రవచనాలు వెలువడినవి. అపొస్తలుల ఆశీర్వాదములన్నియు కూడగట్టుకొని తిరిగి మరలా సంఘమునకు వచ్చినవి. కావున, అప్పుడున్నట్లే, ఇప్పుడును అలాగే ఉండియున్నది, అవిశ్వాసి యొక్క ఆత్మ ఇంకనూ, "ఈయన ఎవరు?" అని కేకలు వేయును.

62 కొందరు ఆయన ఒక మంచి వ్యక్తియని చెప్పుటకు, ప్రభువైన యేసునందు విశ్వాసముంచారు. కొందరు ఇట్లన్నారు, "ఆయన ఒక మంచి మనిషి."

63 ఈనాడు వారు దానినే చెప్తారు. వారు ఆయనను ఒక యోధుడైన, నెపోలియనుగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. వారు ఆయనను ఒక——ఒక సత్యవంతుడైన, జార్జి వాషింగ్టన్ లాగా ఉంచుటకు ప్రయత్నిస్తారు. అయితే ఆయన అంతకు మించినవాడైయున్నాడు.

64 లేఖన పఠనమును మీరు గమనించారా? వారు ఇట్లు అన్నారు, "ఈయన గలలియ నుండి వచ్చే ఒక ప్రవక్త."

65 మరియు ప్రభువు యొక్క ఈ గొప్ప కదలికను వారు చూసినప్పుడు, ఈనాడు వారు దానినే చెప్పుటకు ప్రయత్నిస్తారు: అదేమిటనగా, వ్యాధి బాధలతో ఉన్నవారికి, తిరిగి ఆరోగ్యాన్ని పునరుద్ధరించుటకు; ప్రజల తలంపులను వివేచించుటకు, ఆయన తన ఆత్మను తన సంఘములో వాడుకొనుటను చూచుటకు; ఏమి జరుగుతుందని ఆయన చెప్పాడో దానిని నెరవేర్చడానికి, సరిగ్గా ఆయన

ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు చేసినట్లే చేయుటను చూచుటకు; నిశ్చయంగా, సంఘములు మరియు ప్రజలు, దీనిని అడుగుతారు, "ఈయన ఎవరు?"

66 యేసు ఎవరన్నది వారు గ్రహించలేకపోయారు, ఎందుకనగా వారి పాఠశాలల ద్వారా, ఆయనను ఎవ్వరూ గుర్తించలేకపోయారు. "ఆయన ఏ సెమినరీ నుండి వచ్చెను? ఆయన ఏ వేదాంత పాఠశాల నుండి వచ్చెను?"

67 మరియు ఈనాడు అది అట్లే ఉన్నది. పరిశుద్ధాత్మతో అభిషేకించబడిన చాలా మంది ప్రజలు ఏ సెమినరీ నుండి రాలేదు. వారు దేవుని యొక్క స్వంత ఎన్నికవలనైన ఉత్పత్తులైయున్నారు. అయితే బైబిలులో వాగ్దానం చేయబడిన, ఈ సూచక క్రియలు మరియు అద్భుతాలు మరియు మహాత్కార్యములు, ప్రజల మధ్యన ఈ గొప్ప పరిశుద్ధాత్మ కదులుచుండగా దానిని వెంబడిస్తాయి.

68 మరియు ఈనాడు వారు ఇట్లంటారు, "వారు ఏ పాఠశాల నుండి వచ్చారు?" మీరు ఒక ఉజ్జీవ కూటము కొరకు, ఒక పట్టణములోనికి ప్రవేశించిన వెంటనే, "మీరు ఏ సంస్థకు చెందినవారు?"

69 లూయివిల్లీ లోని ఆ ఐరిష్ సంఘము నుండి ఒక రోమను క్యాథలిక్ బోధకుడితో, శుక్రవారము మధ్యాహ్నం నాకు ఒక ఇంటర్వ్యూ జరిగినది. ఒక మంచి పండితుడు, మరియు నేను అతనికి పరిచయం చేయబడిన వెంటనే, అతడు ఇట్లన్నాడు, "మిస్టర్. బ్రెన్హామ్, మీరు ఏ సంస్థతో ఉన్నారు?"

"నేను దేనితోను లేను," అని నేను అన్నాను.

మరియు అప్పుడు, అతడు ఇట్లన్నాడు, "నీవు అభిషేకించబడినావా?"

"అవును, అయ్యా," అని నేనన్నాను.

"నిన్ను అభిషేకించినది ఎవరు?" అని అతడన్నాడు.

70 నేను ఇట్లనాను, "సువార్తను ప్రకటించుటకు, ప్రభువైన యేసు నాకు పరిశుద్ధాత్మను అనుగ్రహించాడు, మరియు నాకు ఒక ఆజ్ఞ ఇచ్చాడు." మంచిది, మనకు అవసరమైనది ఆ అభిషేకమే.

71 యేసు ఎన్నడూ ఆయన శిష్యులతో ఇట్లు చెప్పలేదు, "బయటకు వెళ్ళి-.." నేను అట్టి సంగతులను విమర్శించుట లేదు, అయితే వారు వారి దినమును జీవించారు. ఆయన ఇట్లు చెప్పలేదు, "వెళ్ళుము, ఒక బోధకుడిగా ఉండుటకు, ఇన్ని-సంవత్సరాలు విద్యనభ్యసించుము."

72 ఆయన ఇట్లన్నాడు, "మీరు పైనుండి శక్తి పొందువరకు, పట్టణంలోనే వేచియుండుడి." తమ సొంత పేరును సంతకం కూడా చేయలేని వ్యక్తులతో ఆయన దానిని చెప్పెను. "మరియు అటు తరువాత, పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చును, అప్పుడు మీరు యెరూషలేములో, యూదయలో, సమరయలోను, మరియు భూదిగంతములవరకు, నాకు సాక్షులైయుందురు." అదియే అభిషేకించుటయైయున్నది.

73 యేసు ఎన్నడైనా పాఠశాలకు వెళ్ళినట్లు, లేదా ఏదైనా సెమినరీ నుండి పట్టభద్రుడవుతున్నట్లు మనకు ఎటువంటి దాఖలాలు లేవు. అయిననూ, లోకములో ఉన్న ఏ ఇతర విషయములకంటెను, మతపరమైన కారణాలను బట్టి, ఆయన పేరట ఎన్నో—ఎన్నో వేదాంత పాఠశాలలు స్థాపించబడినవి. ఆయన

పాఠశాలకి వెళ్ళినట్లు మనకు ఎలాంటి—ఎలాంటి దాఖలాలు లేవు. అయినా, కానీ, ఆకాశము క్రిందనున్న పాఠశాలల్లో ఏ ఇతర నామము కంటెను ఆయన పేరిటనే, అనేక పాఠశాలలు స్థాపించబడినవి. ఆయన ఒక పుస్తకమును వ్రాసినట్లు మనకెన్నడూ తెలియదు. అయిననూ, వ్రాయబడిన ఇతర సాహిత్యమంతటి కంటెను ఆయన గూర్చి వ్రాయబడిన పుస్తకములే అనేకములు కలవు. మరియు, ఈనాడు, ప్రపంచములోని సాహిత్యమంతటిలో, ఆయన యొక్క బైబిలు గ్రంథమే అత్యంత పేరుగాంచిన పుస్తకమైయున్నది.

74 అయితే, మీరు చూడండి, దర్శించిన దినములో, వారు ఇట్లు కేకలు వేసిరి, "ఈయన ఎవరు?"

75 చూడండి, దాని నుండి ఏదైనా ఒక దానిని చేయుటకు, దేవుడు ఏమీ లేదన్నట్లు కనిపించే ఒక దానిని తీసుకుంటాడు. అదే ఆయనను దేవునిగా చేస్తుంది.

76 మరియు ఆయన ఆ గేటు వద్దకు, స్వారీ చేసుకుంటూ రావడాన్ని వారు చూసినప్పుడు, వారిలో కొందరు ఇట్లన్నారు, "ఈయన ఒక గొప్ప వ్యక్తి."

77 ఈనాడు వారు అదే అంటారు. ఈనాడు, యేసు ఒక గొప్ప వ్యక్తియని, ఆయన ఒక మంచి మనిషియని, బోధించే వేదాంత పాఠశాలలు కలవు. వారిలో కొందరు ఆయన ఒక ప్రవక్తయని కూడా చెప్పుదురు. ఇప్పుడు, ఆయన ఒక ప్రవక్త, లేదా ఒక మంచి మనిషి మాత్రమే అయినచో, మనము మన పాపములలో ఉన్నాము. ఆయన ఒక ప్రవక్త కంటే గొప్పవాడు. ఆయన ఒక మంచి వ్యక్తి కంటే గొప్పవాడు. అయిననూ, ఆయన ఒక మంచి వ్యక్తి. అయినప్పటికీ, ఆయన ఒక దైవ-ప్రవక్త. కానీ ఆయన అంతకంటే గొప్పవాడు. ఆయన పాపమును తీసివేయుటకు, శరీరమందు ప్రత్యక్షపరచబడిన దేవుడు.

78 మరియు ఆయన స్వారీ చేసుకుంటూ, లోపలికి రాగా, చాలా మంది ప్రజలు ఇట్లు అన్నారు, "ఆయన ఒక స్వస్థపరచువాడు. ఓ, ఆయన గ్రుడ్డివారి కన్నులు తెరచుటను మేము చూసాము. ఆయన కుంటివాడిని నడచునట్లు చేయుటను మేము చూసాము. ఆయన ప్రార్థన చేయగా, పిల్లవాడిని జ్వరం విడిచిపెట్టుటను మేము చూసాము." కానీ, పిదప, అటువంటి వారు కేవలం ఆయనను రొట్టెల కొరకు మరియు చేపల కొరకు వెంబడించుచుండిరి.

79 మరియు ఈనాడు గుంపులు, ఆ విధంగానే ఉన్నవి. ఒక స్వస్థపరచువాడు ఉన్నాడంటే, ఎందుకు, వారు—వారు ఆయనను వెంబడిస్తారు, మరియు ఆయన కేవలం—ఆయన కేవలం ఒక ఒయాసిస్ అయ్యున్నాడు. వారు అనారోగ్యం పాలైతే, వారు పరుగెత్తుకొనిపోయి, ఇట్లంటారు, "ఓ, ప్రభువైన యేసు నన్ను బాగుచేయునట్లు, దయచేసి నీవు నా కొరకు ప్రార్థన చేస్తావా?" మరియు వారు ఆసుపత్రి నుండి, లేదా ఆ వ్యాధి పడక నుండి బయటకు వచ్చిన వెంటనే, తిరిగి నేరుగా లోకములోనికి వారు వెళ్ళిపోతారు, లేఖనము చెప్పినట్లు, కుక్క తన వాంతికి మరలినట్లు, లేదా ఒక పంది దాని బురదలోనికి దొర్లినట్లైయున్నది. కేవలం ఆయన నుండి వారు పొందుకోగలిగే ఏదైనా మంచి కోసం ఆయనను వెంబడిస్తారు. వారు కేవలం ఒక—ఒక కొయ్య బొమ్మవలె, లేదా—లేదా వారు ఆయన నుండి పొందుకోగలిగే దేనిలాగా—దేనిలాగానైనా ఆయనను

వాడుకుంటారు, మరియు ఆయనను సేవించాలని ఆశించరు. ఆ గుంపు నేటికి కొనసాగుచున్నది.

80 అక్కడ తొమ్మిది మంది కుష్ఠురోగులు స్వస్థత పొందారు, మరియు ఒకడు ఆయనను స్తుతించుటకు తిరిగి వచ్చాడు. లేక అది పది మందా? వారు, వారిలో ఒకడు, ఆయనను స్తుతించుటకు తిరిగి వచ్చెను, మరియు ఆ మిగతావారు కృతజ్ఞత లేకుండానే, వెళ్ళిపోయారు.

81 మరియు దేవుని యొక్క శక్తి చేత స్వస్థత పొందిన, అమెరికాలోని ప్రజలు, వారి హృదయాలను దేవుని వైపునకు త్రిప్పినయెడల, ప్రతియొక్క సారా బట్టీలను మూసివేయునట్టి ఒక ఉజ్జీవము ఈ దేశమును తాకుతుంది, అది...మద్యపాన దుకాణాలు మరియు విస్కీ దుకాణాలు ఇక రంగం మీద ఉండవు. సంఘాలు నిండిపోతాయి. ఆదివారము రాత్రి సినిమా హాళ్ళు ఖాళీ అవుతాయి. మరియు ఈ దేశమంతటా ఒక ఉజ్జీవము, బ్రద్దలవుతుంది. అయితే వారు అది జరుగుటను చూసినప్పుడు, దేవుడు చేసే ఆ కార్యములను చూసినప్పుడు, వారు ఇంకను ఇట్లు కేకలు వేస్తారు, “ఈయన ఎవరు? వచ్చుచున్న ఇతను ఎవరు? వారు ఎక్కడి నుండి వచ్చిరి? ఈయన ఎవరు? ఏ అధికారము చేత ఇది జరుగుచున్నది?”

82 దక్షిణాఫ్రికాలోని, జోహనస్ బర్గ్ వద్ద, ఎన్నటికీ మర్చిపోను. నేనప్పుడే వెళ్ళియున్నాను, దాదాపు ముప్పది నిమిషాల ముందు, ఒక విమానంలో వెళ్ళాను. నేను మూడు పగళ్ళు మరియు మూడు రాత్రులు ఆకాశంలో ఉండియున్నాను, కావున నేను దానిని తట్టుకోలేకపోయాను. యాభై లేదా అరవై వేల మంది ప్రజలు కూడుకున్న ఆ మైదానం వద్దకు వారు—వారు నన్ను తీసుకెళ్ళారు. మరియు నేను వేదిక మీదకు వెళ్ళిన వెంటనే, పరిశుద్ధాత్మ...ఆ స్థలము గుండా, ఒక—ఒక బస్సు రావడం, నేను చూశాను. మరియు దానిపై “డర్బను,” అనే ఒక గురుతును అది కలిగియున్నది. ఒక యౌవనస్థుడు తగువులాడి మరియు తన తల్లిదండ్రుల నుండి దూరముగా వెళ్ళిపోవలసివచ్చెను, ఒక కాలు మరొక కాలు కన్నా ఆరు లేదా ఎనిమిది అంగుళములు చిన్నదైయుండెను. తన ప్యాంటుని పట్టీ పట్టుకొనియుండగా, అతను ఒక తెల్ల చొక్కాను ధరించియున్నాడు. మరియు నేను ఆ యౌవనస్థుడిని గమనించాను. నేను మరలా వెనుకకు చూసాను. ఆ దర్శనము వెళ్ళిపోయినది. మరియు పిదప, కేవలం ఒక్క క్షణంలోనే, వెనకాల ఆ జనాలలో, ఆ వెలుగు ఒక యౌవనస్థుడిపై వ్రేలాడటాన్ని నేను చూసాను. మరియు నేను చూసాను. “నేను అతణ్ణి ఎక్కడో చూసాను,” అని నేను అనుకున్నాను. నేను అతణ్ణి గమనించాను, మరియు ఆ వెలుగు కొన్ని నిమిషాల వరకు అతనిపై వ్రేలాడబడియున్నది. మరియు ఆ అనువాదకుడు ఆ తరువాత మాటలను పట్టుకొనుట కొరకు నేను వేచియున్నాను. పిదప అదే యౌవనస్థుడు లేచి నిలబడి, తన ఊత కర్రలను క్రిందకు విసిరి పారేయడాన్ని నేను చూసాను, మరియు తన ఆరు-అంగుళాల-పొట్టి కాలు మిగతా దానివలె మామూలుగా అయినది.

83 మరియు శ్రీ. ఏ.జే. స్క్రూమెన్ తో నేను ఇట్లన్నాను; ఈ రాత్రి, అతడు మహిమలో ఉన్నాడు. నేను ఇట్లన్నాను, “శ్రీ. స్క్రూమెన్, సరిగా నా మాటలు గుర్తుపెట్టుకోండి. అదొక దర్శనమైయున్నది.”

“చాలా బాగా,” అని అతడన్నాడు.

84 మరియు నేను ఇట్లన్నాను, “తెల్ల చొక్కా వేసుకొని, మరియు చొక్కా పట్టీలతో ఆ వెనుక కూర్చునియున్న యౌవనస్తుడు, అతడు దేశములో దాదాపు పదిహేను వందల మైళ్ళ దూరమున ఉన్న, డర్బను అనే పట్టణము నుండి, ఒక బస్సులో వచ్చియున్నాడు. మరియు అతడు రావడానికి, తన తల్లి మరియు తండ్రి నుండి చెప్పకుండా జారుకోవలసివచ్చెను. అయితే అతడు ప్రభువైన యేసు నందు విశ్వాసముంచెను, మరియు అతనికి ఒక కాలు ఇంకొక దాని కన్నా ఆరు అంగుళములు పొట్టిగానుండెను.”

85 మరియు ఆ యౌవనస్తుడు పైకి గెంతెను. అతని చంక కర్రల కొరకు తడుముచూ, అక్కడ అతడు, నిలబడెను. మరియు నేను ఇట్లు చెప్పాను, “యౌవ్వనస్థుడా, ప్రభువైన యేసు నిన్ను స్వస్థపరిచెను.” మరియు వెంటనే అతని కాలు ఆ మరొక దాని వలె, సాధారణముగా, ఆరు అంగుళములు పెరిగినది. మరియు వారు ఆ యౌవనస్థుడిని వేదిక మీదకు తీసుకువచ్చారు, మరియు అక్కడ వైద్యులు అతణ్ణి పరీక్షించారు. నా పుస్తకములో మీరు అతని ఫోటోను చూడవచ్చు.

86 నేను కేవలం కొద్ది క్షణములు అక్కడ నిలబడియుంటిని, ఒక చిన్న ఆకుపచ్చని కారు, రోడ్డుపై వెళ్తుండటం నేను చూసాను, మరియు అది జారిపోయినది. అది వెనుకకు, తిరిగి, మరియు ఒక చెట్టును గ్రుద్దినది. రాగి-జుట్టు గల ఒక యౌవన స్త్రీ...ఒక విరిగిన వెన్నుపూసను కలిగియున్నది. మరియు నేను ఇట్లన్నాను, “ఒక చెట్టుకి గ్రుద్దుకొనిన ఒక చిన్న, ఆకుపచ్చని కారును నేను చూస్తున్నాను, మరియు దాదాపు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు ఉన్న ఒక రాగి-జుట్టు గల యౌవనస్తురాలి వెన్నుపూస విరిగినది. ఆమె ఒక తీవ్రమైన స్థితిలో ఉన్నది.” ఎవ్వరూ స్పందించలేదు. మరియు ప్రజల యొక్క ఆ పెద్ద సమూహములో, నాకు ఆమె ఎక్కడా కనపడలేదు. మరియు నేను కేవలం కొద్ది నిమిషాలు అక్కడ నిలబడియున్నాను. నేను ఇట్లన్నాను, “అర్థం చేసుకొనుడి. ఇది... అనుమానాస్పదంగా ఉండకండి. ఇది పునరుత్థానపు శక్తిలోనున్న, ప్రభువైన యేసు. ఆయన తన పనిని కొనసాగించుటకు పరిశుద్ధాత్మను పంపెను.” మరియు అక్కడ ఆ దర్శనము మరలా సంభవించుటను నేను చూసాను. మరియు నేను ఆ యౌవ్వనస్తురాలిని చూడలేకపోయాను.

87 సరిగ్గా అప్పుడే, మీరు ఈ పఠములో చూస్తున్నట్లు, ఆ వెలుగు, సరిగ్గా నా యెదుట నిలిచియున్నది. మరియు అది ఇక్కడ నిలబడియున్నది. నేను అక్కడికి వెళ్ళాను, మరియు అక్కడ, ఆ వేదిక క్రింద ఆమె ఉండియున్నది. నేను ఇట్లన్నాను, “యౌవ్వనస్థురాలా, ప్రభువైన యేసు నిన్ను బాగు చేసాడు.” మరియు ఆమె ఏడ్వటం మొదలుపెట్టినది.

88 ఆమె తల్లి ఇట్లన్నది, “ఓ, లేదు! పైకి లెమ్మని ఆమెకు చెప్పవద్దు!” ఇంకా ఇట్లన్నది, “ఆమె కదిలినదంటే, ఆమె చనిపోతుంది.”

89 మరియు ఆ యౌవనస్తురాలు కేకలు వేయుచూ, మరియు ప్రభువును స్తుతించుచూ, తన పాదాలపై గెంతినది. మరియు ఆ తల్లి మూర్ఛపోయి మరియు ఆ అమ్మాయి పడుకున్న మంచములో పడిపోయినది.

అదేమిటి?

90 సరిగ్గా ఆ సమయానికే, ఒక విమర్శకుడు ఆ వెనుక లేచి, ఒక పాదం ఒక కుర్చీపై మరియు, ఇంకొక పాదం మరొకదానిపై పెట్టి నిలబడి, మరియు ఇట్లన్నాడు, “అమెరికావాడవైన, నీవు! నీవు దీనిని ఏ నామములో చేస్తున్నావో నాకు చెప్పవలెనని నేను సవాలు చేయుచున్నాను! మరియు నీవు ఏ సంఘసంస్థకు చెందినవాడవు?” చూశారా?

91 అది అట్లేయున్నది. వారు దానిని గ్రహించరు. వారు ఈ సంగతుల కొరకు ఎదురుచూచుట లేదు. సంఘములు ప్రభువు యొక్క రాకడ కొరకు ఎదురుచూచుట లేదు. మరియు ఆయన రాకడను నిర్ధారించుటకు, దానిని నెరవేర్చుటకు పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నాడు. ఎంతగానో...

ప్రతి ఒక్కరూ తమ స్వంత దారిని తీసుకొనగోరుచున్నారు. ఆ విధంగానే అక్కడ ఉండియున్నది. ప్రతీ గుంపు దాని స్వంత ఆలోచనను కలిగియున్నది.

92 కానీ ఈ రాత్రి ప్రశ్న అది కాదు. నేను మాట్లాడేది దాని గూర్చి కాదు. అయితే నేను మిమ్ములను అడిగే ప్రశ్న, ఏమిటనగా, ఇది ఏమిటని మీరు తలంచుచున్నారు? అది మిమ్మల్ని గూర్చియైయున్నది. ఇప్పుడు దేశముల-గుండా వెళ్ళుచున్న ఈయన ఎవరు? మనుషులు కాదు. మనుషులు ఆ కార్యములను చేయలేరు. జన సమూహములో ఉన్న ప్రజలతో, “ఇక్కడ, సరిగ్గా ఇక్కడ కూర్చునియున్నారు,” మరియు కూటములో ఆయా స్థలములలో కూర్చునియున్నారు, అని చెప్పుచూ మరణావస్థలో ఉన్న స్త్రీ పురుషులు, ఇక్కడికి తీసుకురాబడినప్పుడు, మాట్లాడుచున్నది ఎవరు? అది ఎవరు?

93 ఈ ఉదయము బాప్తీస్మపు స్థలములోనికి వచ్చిన ఆ యౌవ్వన స్త్రీ, ఆమె మూడు వారాల క్రితం, చర్మపు క్యాన్సరుతో చనిపోవుచుండెను, సరిగ్గా ఇక్కడ మేపల్ వీధిలో నివసించును, శ్రీమతి బైటీ. మరియు ఆమెతో ఉన్న వైద్యులను నేను అడిగాను. జీవించుటకు ఆమెకు ఒక్క అవకాశము కూడా లేదు, నలుగురు లేదా ఐదుగురు చిన్న పిల్లలను కలిగియున్నది, మరియు నా తల్లి వారిని చూసుకొనుటకు ప్రయత్నించుచుండెను. అమ్మ ఇట్లన్నది, “బిల్లీ, ఆమె మరలా ఎన్నడూ ఇంటికి రాలేదు.”

94 మరియు ఆమె ఉన్న చోటుకు నేను వెళ్ళాను, మరియు ప్రభువైన యేసు మాట్లాడెను, “యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, ఆమె సంఘముకు వెళ్ళి మరియు ప్రభువైన యేసు నామములో బాప్తీస్మము పొందుదుననియు, మరియు దేవుని సేవించుదుననియు ప్రమాణము చేసినయెడల, ఆమె బాగయి, ఇంటికి వెళ్ళును.”

మరియు నేను ఆమెను ఇట్లడిగాను, “యువతీ, నీవు దీనిని చేయుదువా?”

95 మరియు ఆమె ఇట్లు చెప్పినది, “నీవు చెప్పేదంతా, నేను చేస్తాను.” వెంటనే ఆ నొప్పులు విడిచి పెట్టినవి. మూడు రోజుల తర్వాత, ఆమె ఇంటికి వెళ్ళినది, మరియు వైద్యులు ఆ క్యాన్సరు యొక్క జాడను కనుగొనలేకపోయిరి.

96 ప్రభువు నామములో వచ్చు ఈయన ఎవరు? ఈయన ఎవరు? అది దేవుని యొక్క పరిశుద్ధాత్మయే. దాని గూర్చి మీ ఉద్దేశ్యమేమిటి? మీ ఉద్దేశ్యమేమిటి, మీ కాపరిని తెలుసుకోవడమా? మరియు ఇక్కడ ఈ కుర్చీలలో కూర్చున్నప్పుడు, పట్టణానికి వెలుపల నుండి వచ్చిన ప్రజలు, మూర్ఛరోగముతో కూర్చునియున్నారు,

కూర్చునియుండగా...ఇక్కడ ఒక వ్యక్తి కూర్చునియున్నాడు, ఇక్కడే ఎక్కడో, ఒక మెననైట్ సహోదరుడు, సరిగ్గా ఇక్కడున్నాడు, ఒక మూర్ఛరోగ బాధితుడు. అతణ్ణి ఎన్నడూ చూడలేడు, లేదా అతని గూర్చి ఏమియూ తెలియదు. మరియు అకస్మాత్తుగా, దాదాపు రెండు సంవత్సరాల క్రితం అని నేను అనుకొనుచున్నాను, లేదా మరేదో, అవును రెండు సంవత్సరాలు, పరిశుద్ధాత్మ దానిని పిలిచి, మరియు ఇట్లు చెప్పెను, "యెహోవ ఈలాగు సెలవిచ్చుచున్నాడు." అప్పటి నుండి అతడు ఒక్కసారి కూడా తూలీ పడలేదు. ఈయన ఎవరు? ఈయన ఎవరు?

97 ఈ స్త్రీ ఇక్కడ కూర్చునియున్నది, గడిచిన ఆదివారమున, పోయినసారి నేను ఇక్కడ ఉన్నప్పుడు, ఇల్లినాయిస్ లో ఎక్కడినుండో వచ్చినది. ఆ మరునాడు... ఆమె శరీరములో ఒక పెద్ద కణితితో ఉన్నది, అది ప్రాణాంతకమైనది. మరియు సోమవారమున ఆపరేషన్ నిమిత్తమై ఇల్లినాయిస్ లోని ఒక ఉత్తమమైన వైద్య శాస్త్రము, ఆమెను ఒక పెద్ద వైద్యశాలకు, తీసుకువెళ్ళుచున్నది. మరియు ఆమె ఇక్కడికి వచ్చుటకు సమయం కలుగజేసుకున్నది. నా జీవితంలో, ఎన్నడూ ఆమెను చూడలేదు లేదా ఆమె గూర్చి వినలేదు. మరియు అకస్మాత్తుగా, పరిశుద్ధాత్మ ఆమెను కమ్ముకున్నది, మరియు ఆమె ఎవరన్నది, ఆమె ఎక్కడి నుండి వచ్చెనన్నది, మరియు మరుసటి రోజున ఆమెకు ఆపరేషను జరగబోవుచున్నదని అది ఆమెతో చెప్పినది. దానిని చూచుటకు, అప్పుడు ఇక్కడ ఎంతమంది ఉన్నారు? మరియు చూడండి ఆ వార్తా వ్యాపించినది. ఆ మరునాడు, ఆమె వైద్యుని వద్దకు వెళ్ళినప్పుడు, వారు ఆమెను ఒక వైద్యశాల నుండి మరొక వైద్యశాలకు తీసుకువెళ్ళారు, మరియు దాని జాడను కనుగొనలేకపోయారు.

98 ఈయన ఎవరు? ఓ, దేవా కనికరించుము! దీనిని చేయుచున్న ఈయన ఎవరు? అది మీ సంఘకాపరి అని చెప్పుటకు మీరు ధైర్యము చేయగలరా? అస్సలు చేయలేరు. దీని విషయంలో మనుష్యులు చేయగలిగినది ఏదైనా ఉన్నదని చెప్పుటకు మీరు ధైర్యము చేయగలరా? ఎన్నడూ చేయలేరు. అది పరిశుద్ధాత్మయే, మన ప్రభువైన యేసు మీదనున్న ఆత్మయే. మరియు ఆయన తన సంఘముతో ఐక్యమవ్వుట కొరకైన ఆయన రాకడ, ఎంత సమీపంగా ఉన్నదనగా త్వరలో జరగనున్న ఆ ఎత్తబడుట కొరకు, జీవముగల దేవుని సంఘమును విమోచించి, మరియు సహవాసములోనికి తెచ్చుటకొరకు, ఆయన తన గొప్ప పరిశుద్ధ వెలుగును ప్రసరింపజేయుచున్నాడు. ఆమేన్!

99 ఈయన ఎవరు? నేను మీ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేను. నేను మీ కొరకు జవాబు ఇవ్వలేను. అయితే నా కొరకు నేను జవాబు చెప్పుకోగలను. మరియు, ఈ రాత్రి, ఈ పవిత్ర బల్ల వెనుక, ఈ సమూహము, మరియు మన ప్రభువైన యేసు రక్తము ద్వారా కొనబడినవారి——వారి చెవులలో, నేను దీనిని నా హృదయాంతరంగము నుండి చెప్పుచున్నాను. నేను మీలో ఒకడినైనందున కాదు, నేను ఏదో భిన్నమైనవాణ్ణి అయినందున కాదు, అయితే రక్తము ద్వారా కడుగబడి విమోచింపబడినవారిలో ఒకడిని అయినందునైయున్నది. ఈ రాత్రి సంఘములో వ్రేలాడుచున్న ఆ వెలుగు, అదే వెలుగు దాని స్వభావము చేత, అది, పరిశుద్ధాత్మ రూపములోనున్న, యేసుక్రీస్తేయని చూపించుచున్నదని, నేను నమ్ముచున్నాను.

100 లేఖనమును ఎరిగియున్న ఎవరికైనా గానీ, యేసు ఇట్లు చెప్పెనని తెలియును, "నేను దేవుని యొద్ద నుండి వచ్చియున్నాను, మరియు తిరిగి దేవుని యొద్దకు

వెళ్ళుచున్నాను.” ఆయన శరీరధారి కాకమునుపు, మోషేతో అరణ్యములో ఉన్నప్పుడు, ఆయన అగ్నిస్తంభమైయున్నాడు. మరియు మోషే ఆయనను చూడాలని ఆశించినప్పుడు, ఆయన తన వీపు భాగమును అతనికి చూపించెను. మరియు మోషే ఇట్లు చెప్పెను, “అది ఒక మానవునివలె కనిపించినది.” ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ఆయన ఒక మానవుడైయ్యుండెను. ఈనాడు, ఆయన చేయుచున్న అవే కార్యములను, ఆయన విమోచించిన వ్యక్తుల ద్వారా, ఆయన చేసియున్నాడు. ఇదిగో ఆయన వచ్చి మరియు తన ఫోటోను తీయబడనిచ్చెను. అది ఏమిటి?

101 తన మరణము, సమాధి మరియు పునరుత్థానము తర్వాత, ఒక రోజు, పౌలు దమస్కు మార్గమున పోవుచుండెను, మరియు ఒక గొప్ప వెలుగు అతణ్ణి తాకి నేలన పడవేసినది. అతని చుట్టూ ఉన్న ఆ మనుషులు ఆ వెలుగును చూడలేదు. అయితే అది పౌలును, గ్రుడ్డివాణ్ణి చేసేంతగా తాకినది. తన మిగతా జీవితమంతా అతడు కళ్ళ సమస్యను కలిగియుండెను. మరియు అతడు ఒకసారి ఇట్లు చెప్పెను, “నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున, నేను అత్యధికంగా హెచ్చిపోకుండు నిమిత్తం,” అతని శరీరములో ఒక ముల్లు, అతణ్ణి నలగగొట్టుటకు సాతానుయొక్క దూతగా, ఉంచబడెను. ఎందుకనగా అది విశేషమైన ప్రత్యక్షతైయుండెను.

102 మరియు అతిగా గోల చేయుచున్న ప్రజలను హింసించుటకు, పౌలు తన దారిన వెళ్ళుచుండగా అతడు కొట్టబడెను; వారు ఒక తిరిగి-జన్మించిన గుంపు, మత విరోధులుగా పిలువబడిన గుంపైయున్నారు. వారిని హింసించి, వారిని నిర్బంధించి మరియు వారిని యెరూషలేమునకు తీసుకువచ్చుటకు, పౌలు తన జేబులో పత్రాలతో, తన మార్గములో ఉండెను. మరియు దాదాపు మధ్యాహ్న వేళలో, ఒక వెలుగు వచ్చి, తన పాదముల మీదనుండి, అతణ్ణి నేలకు పడవేసెను, మరియు అతడు భూమిపై ఉన్న ధూళిలోనికి పడిపోయెను. ఆ వెలుగు నుండి ఇట్లు చెప్పుచూ, ఒక స్వరము వచ్చినది, “సౌలా, సౌలా, నీవెందుకు నన్ను హింసించుచున్నావు?”

103 మరియు సౌలు వెనుకకు తిరగి, తన అంధత్వపు స్థితిలో, పైకి చూసెను. మరియు అతడు ఆ గొప్ప, మహిమకరమైన వెలుగును చూడగలిగెను. మరియు అతడు ఇట్లనెను, “ప్రభువా, నీవెవరవు?”

104 ఆయన ఇట్లు చెప్పెను, “నేను యేసును. నేను దేవుని యొద్ద నుండి వచ్చియున్నాను; నేను దేవుని యొద్దకు వెళ్ళియున్నాను. నేను దేవుని యొద్ద నుండి వచ్చాను; నేను దేవుని యొద్దకు వెళ్ళుదును.” ఆయన ఇట్లన్నాడు, “మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టము.”

105 ఆ పవిత్రమైన నేల మీద ఒక్క ప్రత్యక్షత, ఆ స్థలములో ఒక్క సమయము, మనుష్యుడు ఎన్నడూ అదే విధంగా ఉండలేడు. ఒక మనుష్యుడు, తనను తాను ఒక క్రైస్తవుడని చెప్పుకొనుటకు ముందు, తనను తాను గుర్తింపజేసుకొనుటకు ముందు, అతడు ఎక్కడైతే దేవుడిని ముఖాముఖిగా కలుసుకుంటాడో, అట్టి ఎడారి-వెనుక-భాగపు-అనుభవమును కలిగియుండవలసియున్నది.

106 ఈ, దినమునకైతే, మీరు ఏ విధమైన జవాబునైనా కలిగియుండవచ్చును. ఆయన చేస్తానని చెప్పినవాటినే ఖచ్చితంగా ప్రభువు చేయుటను మీరు చూడగలరు, మరియు తెలివిగల వేదపండితులు దానిని వేరుగా వివరిస్తారు. వారు ఇట్లంటారు, "అది మరొక దినము కొరకు. అది దీని కొరకు. లేదా, అది మరొక కాలము కొరకు. లేదా, అది తప్పైయున్నది." వారు యేసును గూర్చి చెప్పినట్లే ఉన్నది, "ఆయన ఒక బయెల్జెబూలు, దయ్యం. ఆయన ఒక సోదె చెప్పువాడు." మరియు ఆ సంగతులన్నిటికీ, వారికి జవాబున్నది.

107 కానీ ఒక వ్యక్తి ఎన్నడైనా క్రీస్తుని సంధించి, మరియు పౌలు చేసినట్లు ఆయనను చూసినయెడల, లేదా ఆయనను అనుభూతి చెందినయెడల, అట్టి అనుభూతిని ఒక వ్యక్తి నుండి వేరు చేయుటకు వివరించగల వేదపండితులు ఈ ప్రపంచములోనే లేరు.

108 ఆ కారణము చేతనే, ఈనాడు, వారికి ఆ అనుభవము లేదు. ఆ కారణము చేతనే వారు చెప్పలేరు...వారంతా ఇట్లు అనుచున్నారు, "ఈయన ఎవరు? ఇది ఏమిటి? ఇది ఎక్కడి నుండి వచ్చెను?" వారి వద్ద జవాబు లేదు. ఎందువలన? ఎందుకనగా, వారికి తెలిసిందల్లా ఒక సంఘము తయారుచేసిన వేదాంతం మాత్రమే. "వేదాంతమును ఎరుగుట" జీవము కాదు. "బైబిలును ఎరుగుట" జీవము కాదు.

109 కానీ "ఆయనను ఎరుగుటయే" జీవము. నీ వ్యక్తిగత రక్షకునిగా, నిన్ను తన సన్నిధిచేత నింపినవానిగా "ఆయనను ఎరుగుటయైయున్నది." అది జరిగినప్పుడు నీవక్కడ ఉండియున్నావు. నీ నుండి దానిని తీసివేయగలవారు ఎవ్వరును లేరు. దానిని నీకు వేరుగా వివరించగలవారు ఒక్కరునూ లేరు. ఆ అనుభవము నీకు జరిగినప్పుడు, ఆయన ఎవరన్నది నీకు తెలుస్తుంది. నాకైతే, ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగానున్న యేసుక్రీస్తైయున్నాడు.

110 ఈ అద్భుతాలను ప్రదర్శించుచున్న ఈయన ఎవరు? ఈ గొప్ప క్రియలను చేయుచున్న ఈయన ఎవరు? ఇది బోధకుడా? ఇది ఓరల్ రాబర్ట్సా? ఇది బిల్లీ గ్రహమా? ఇది జ్యాక్ శూలరా? విలియమ్ బ్రెన్హామా? ఇది ఎవరైనాగానీ, దానిలో వారు చేసేదేమియు లేదు. వారు సాధనములైయున్నారు.

111 ఇది ఒక ప్రజలను సిద్ధపరచుటకు, సూచనలు మరియు అద్భుతాలు మరియు ఆశ్చర్యకార్యములలో, పరిశుద్ధాత్మ సువార్తతో వచ్చుటయైయున్నది. ఆయన వస్తాడని ఎదురుచూస్తున్న విశ్వాసులతో, అంతయు ఎదురుచూపుతో నిండియున్నది.

112 మరియు ఇతరులు ఇట్లు అనుచున్నారు, "ఈ ఉజ్జీవములు ఎందుకు? మనమెందుకని వాటిని కలిగియున్నాము? మనం ఒక సంఘానికి స్థిరపడుదాము." అంతెందుకు, మనం నూతన ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించినప్పుడు, అది, సరిగ్గా ఇక్కడ సంఘములోనే చెప్పబడినది, ఇట్లన్నారు, "మనకు అద్భుతాలు అవసరం లేదు. ఈ కార్యములు మనకిక ఎంతమాత్రము అవసరం లేదు. మీకు కావాలంటే, అవి బయట ఎక్కడైతే జరుగుతాయో అక్కడికి వెళ్ళండి. మాకు అవి ఇక్కడ అవసరం లేదు." బ్రెన్హామ్ ఆలయం అటువంటి ఒక అధమ స్థితికి దిగజారినప్పుడు, అది మునిగిపోయినట్లే.

113 ఈ ఆలయం యేసుక్రీస్తును గూర్చిన సువార్త యొక్క సూత్రములు మరియు శక్తిపై పునాది వేయబడినది. మరియు ఈ ఆలయం నిలిచియున్నంత వరకు, ఆ మహిమకరమగు పరిశుద్ధాత్మ ఆత్మలను రక్షించుటకు, మరియు పరిశుద్ధాత్మతో నింపుటకు, మరియు రోగులను స్వస్థపరచుటకు, మార్గమును కనుగొనును గాక. నాకైతే, ఇది నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగానున్న యేసుక్రీస్తైయున్నాడు.

మనము ప్రార్థించెదము.

114 ఆయన ఎవరన్నది మీకు తెలియనియెడల, ఇదంతయు దేనిగూర్చియన్నది మీకు తెలియనియెడల, మరియు మీరు తెలుసుకొనగోరినయెడల, మీరు కేవలం మీ చెయ్యిని పైకెత్తెదరా? మీ చెయ్యి పైకెత్తి, మరియు ఇట్లు చెప్పుడి, "బ్రెన్హామ్ సహోదరుడా, నేను ఆయనను ఎరుగునట్లు, నా కొరకు ప్రార్థించుము." మరియు ప్రభువు మిమ్మును దీవించును. మరియు అంతటా, నేను మీ చేతులను చూస్తున్నాను.

115 ఇప్పుడు, పరలోకపు తండ్రీ, ఈ వర్తమానమును, మరియు వారు ఈయన ఎవరన్నది తెలుసుకొనగోరుచున్నారని, తమ చేతులను పైకెత్తినట్టి ప్రజల యొక్క ఫలములను మేము తెచ్చుచున్నాము. వారు ఈ గొప్ప యేసును ఎరిగియుండుటకు ఇష్టపడుచున్నారు. అది, ఆ పునరుత్థానముయొక్క, ఆయన రాకడ, ఎంత సమీపమున ఉన్నదనగా, రోగులు స్వస్థపరచబడటం కూడా మొదలైనది. మరియు అది జరిగిన తర్వాత, సంఘములోనికి ప్రవచనము వచ్చినది, పిదప వరములు మరియు అద్భుతాలు, ఇప్పుడు ఆ చివరి సూచన వరకు వచ్చెను. ఆ తర్వాత, ఎత్తబడుట వచ్చును, సంఘము కొనిపోబడును. మరియు, ప్రభువా, నీ పునరుత్థానపు శక్తిలో నిన్ను ఎరిగియున్నామని చెప్పుకున్నవారమైన మేము, మేము వేచియున్నాము, మరియు ఆశిస్తున్నాము, మరియు ఏడ్చుచున్నాము, మరియు వేడుకొనుచున్నాము, "ప్రభువైన యేసూ, రమ్ము!"

116 ప్రభువా, త్వరగా నీ సంఘమును ఎత్తబడుటలోనికి తీసుకెళ్ళి, మరియు దానిని దూరముగా తీసుకొనిపొమ్ము. ఏలయనగా, త్వరలోనే, మనుష్యులు వారు నివసించడానికి నీవు సృష్టించిన ఈ భూమిని పేల్చివేయబోవుచున్నారు, ఎందుకనగా వారు నీపట్ల అవిధేయులయ్యారు. వారు శాంతిని కాదు గానీ, యుద్ధాన్ని అభ్యసించారు. వారు నీతిని అభ్యసించలేదు, కానీ వారు పోకిరితనాన్ని అభ్యసించారు. వారంతా శక్తి కొరకైన ఆకలితో గాక మరెట్లుందురు! ప్రభువా, వారిని శక్తి కొరకు ఆకలిగొనునట్లు చేయునదైన వారి హృదయములో ఉన్న ఆ చిన్న భాగము, తమ సహచరుని పేల్చివేయుటకు, ఎక్కడో ఒక పరిశోధనాశాలలో వారు దానిని తృప్తిపరచుటకు ప్రయత్నించుచున్నారు.

117 దేవా, వారు ఏ శక్తి కొరకైతే ఆశించుచున్నారో అది దేవుని కుమారుని యొక్క పునరుత్థానపు శక్తియేనని, వారి జీవితాలను మార్చుట కొరకైన పరిశుద్ధాత్మ యొక్క శక్తియేనని వారు గ్రహించగలిగితే చాలు; దేశాలను పేల్చివేయుటకు కాదు గానీ, వారి జీవితాలను మార్చి మరియు వారిని నీ సేవకులుగా చేయుటకైయున్నది.

118 అనేకమంది ప్రజలు, వెఱ్ఱితనముతో మొత్తబడియున్నారు, వారు ఆరంభ దినములలో చేసినట్లే, వీరు మనల్ని, "ఏమీ తెలియని," ఒక గుంపుగా మరియు—మరియు, "మత విరోధులు," గా గుర్తిస్తారు. అయితే వారు నీ నామము కొరకు నిందను భరించగలిగినందుకు, నీకు కృతజ్ఞతలు చెల్లించుచూ, సంతోషముగా తిరిగివచ్చిరి. ప్రభువా, ఈ రాత్రి, అన్నిచోట్లా, నీ పిల్లల యొక్క అనుభూతి కూడా అదేయైయున్నది. మేము కేవలం సంతోషంగా ఉన్నాము.

119 నీ దినములో కొందరు నిన్ను గుర్తించుటకు ప్రయత్నించిరి. వారు ఇట్లన్నారు, "సరిగ్గా వస్త్రములైనా లేకుండా, కేవలం ఒక గొర్రె చర్మమును చుట్టుకొనియుండి, అరణ్యము నుండి వచ్చిన, ఆ అడవి మనిషియైన యోహానుకు ఆయన స్నేహితుడు. మాటలను, తూర్పు మరియు పడమరకు విసరగొట్టి, మరియు ఇట్లు చెప్పిన ఒక అడవి మనిషి, 'గొడ్డలి చెట్టు వేరున పెట్టబడియున్నది.'" ఇట్లనిరి, "ఆయన తనకు ఒక—ఒక అనుచరుడు. అతడొక అడవి మనిషి. అతడు వెఱ్ఱివాడు. అతడు మతిస్థిమితం లేనివాడు." ఓ ప్రభువా, నీతో ఉన్న సహజాతీతమైన పరిచర్య, వారి కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసినది.

120 మరియు ఈనాడు అది అట్లే చేసినది: యోహాను తన దినములో చేసినట్లే, ప్రభువు యొక్క రాకడను పరిచయం చేయుచున్న ఈ గొప్ప పరిశుద్ధాత్మ, దానిని చూడగోరని ప్రజలకు, గ్రుడ్డితనము కలుగజేయుచున్నది. అయితే ఎవరైతే చూడగోరుచున్నారో, వారిని నీవు ఏర్పరచుకున్నావు. "మరియు తండ్రి నాకు అనుగ్రహించిన వారందరు నా యొద్దకు వత్తురు," నీవు చెప్పితివి, "మరియు వారిలో ఎవ్వరును నశించిపోరు. మరియు నేను వానిని అంత్యదినమందు లేపుదును." దీని కొరకై మేము నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము.

121 మరియు ఈ రాత్రి, తమ చేతులు ఎత్తిన వారి కొరకు, ఓ ప్రభువైన దేవా, ఒక అనుభవములో, పునరుత్థానపు శక్తిలో, నిన్ను నీవు వారికి బయలుపరచుకోవలసిందిగా, మేము ప్రార్థించుచున్నాము. ప్రభువా, దానిని అనుగ్రహించుము.

122 మరియు తమ చేతులు ఎత్తని, ఇతరులు ఇక్కడ ఉండవచ్చును, అయినను, అది వారికి అవసరమైయున్నదని, వారి హృదయములో వారు ఎరిగియున్నారు. నీవు వారిని ఆశీర్వదించి, మరియు వారి హృదయ కోరికను వారికి దయచేయవలసిందిగా నేను ప్రార్థించుచున్నాను.

123 ఈ రాత్రి, మేము ఈ భవనమును విడిచి వెళ్ళునప్పుడు, మేము ఒక భిన్నమైన ప్రజలుగా వెళ్ళుదుము గాక. మేము లోనికి వచ్చునప్పుడు మేము కలిగియున్న ఉద్దేశ్యము, నీ దైవీక చిత్తమునకు విరుద్ధంగా ఉన్నయెడల, మేము దానికి భిన్నమైన ఉద్దేశ్యంతో వెళ్ళుదుము గాక. మేము నీతో ఒక అనుభవమును కలిగియున్నందున మా ఆత్మలు సంతృప్తి చెందువరకు, మేము బలిపీఠము యొక్క కొమ్ములను పట్టుకొని వ్రేలాడుటకు పట్టుదలతో మేము బయటకు వెళ్ళుదుము గాక, మరియు మేము ఎవరి గూర్చి మాట్లాడుచున్నామో మేము ఎరిగియున్నాము, ఎందుకనగా మేము ఆయనను కలుసుకున్నాము మరియు ఆయనను తెలుసుకున్నాము, మరియు ఆయనతో సహవాసము కలిగియున్నాము. తండ్రీ, ఈ సంగతులను అనుగ్రహించుము. వ్యాధి మరియు బాధతో ఉన్న వారిని స్వస్థపరచుము.

124 మా ప్రియమైన మరియు ప్రశస్తమైన సంఘకాపరిని ఆశీర్వదించుము. దేవా, వారు సువార్తను రేడియోలో ప్రకటించుచూ, మరియు పాడుచుండగా, అతనితో మరియు అతని ప్రియమైన సహోదరీలతో నీవు ఉండాలని మేము ప్రార్థించుచున్నాము.

125 మా గుమ్మములలో ఉన్న అపరిచితులను ఆశీర్వదించుము. ప్రభువా, ఈ రాత్రి, వారి హృదయములో ఒక తీవ్రతతో మరియు ఒక ఉద్దేశ్యముతో, బయటకు వెళ్ళుదురు గాక, అదేమిటనగా, వారు ఇదివరకు నిన్ను ఎరుగకయుండి, నిన్ను సేవించనియెడల, ఈ ఘడియ నుండి, వారు నిన్ను సేవించుదురు గాక. దీనిని ఎరిగియున్నాము, అది, "ఇతర సంగతులన్నియు వ్యర్థమగును, కానీ దేవుని వాక్యము ఎల్లప్పుడూ నిలుచును." తండ్రీ, దీనిని అనుగ్రహించుము.

126 మమ్మల్ని, మా పాపములన్నిటిని క్షమించుము. మరియు మేము కలుసుకుందుము గాక ఆ గొప్ప-- -[టేపు పై ఖాళీగా ఉన్నది—సంపా.]

ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
మరియు నా రక్షణను కొనెను
ఆ కల్వరి వృక్షము పైన.

127 ఇప్పుడు, వర్తమానం తర్వాత, మనము ఆయనకు పాట పాడుచుండగా, మనము మన తలలు వంచి మరియు ఆయనను ఆరాధించెదము.

నేనాయనను ప్రేమించుచున్నాను,

మీ హృదయపూర్వకంగా.

నేనాయనను ప్రేమించుచున్నాను
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
మరియు నా రక్షణను కొనెను
ఆ కల్వరి వృక్షము పైన.

128 ఎంతమంది ఆయనను నిజంగా ప్రేమిస్తున్నారు? మీ చెయ్యి పైకెత్తి, ఒక సాక్ష్యంగా దీనిని చెప్పండి, "నేను ఆయనను ప్రేమిస్తున్నాను." ఓ, ఆయన అద్భుతకరుడు కాదా? మీకు తెలుసా, నేను కేవలం ఈ విధంగా కూర్చుని, మరియు ఎట్లైనను, కేవలం ఆయన సన్నిధిని పానము చేయుటను ప్రేమించుదును. ఆయన వాక్యము, బయలువెళ్ళినది, అది హృదయాలలో పడినది. అది మనలను సరిచేస్తుంది. అది మనలను ఆయన ఆత్మ యొక్క ఆధీనములోనికి తీసుకువస్తుంది. అట్లైన కేవలం ఆయనను ఆరాధించడమనేది ఎంత ప్రీతికరముగా ఉన్నది కదా! ఇప్పుడు, మీరు ఈ రాత్రి సంఘము నుండి వెళ్ళుచుండగా, ఆయనను ఆరాధించుచూ వెళ్ళుడి.

129 మరియు గుర్తుంచుకొనండి, ఈ వారము, బుధవారము రాత్రి ఇక్కడ ఒక ప్రార్థన కూడిక ఉన్నది. ఆదివారము, లేదా శనివారము, తొమ్మిది గంటలప్పుడు, WLRP ద్వారా ప్రసారమయ్యే సహోదరుడు నెవిల్ యొక్క కార్యక్రమాన్ని మర్చిపోకండి. నేను ఆయన మాట్లాడేది వినుటకు ఇష్టపడతాను, మీరు? నలుగురు, లేదా ముగ్గురు వినడమనేది, వినుటకు చాలా బాగున్నది. సహోదరుడు నెవిల్ చెప్పేది మరియు తన ప్రసారమును వినడానికి, నేను మరియు భార్య, మరియు—మరియు పిల్లలు, మేమందరము చిన్న రేడియోను బయటకు

తీసి దాని చుట్టూ గుమిగూడుతాము, మరియు అతడు నమ్మి మరియు అతడు ప్రేమించునట్టి దేవుణ్ణి, అతడు ఘనపరిచేటటువంటి అతని అద్భుతమైన మాటలు వినుటకైయున్నది. దీనిని చెప్పుటలేదు...

130 ఇక్కడున్న అపరిచితులైన మీరు, మీకు స్థానిక సంఘము లేనియెడల, వచ్చి మాతో చేరండి. నేను దీనిని, అతను ఇక్కడ కూర్చున్నాడని చెప్పుటలేదు. లేదు, అయ్యా. నేను దీనిని, చాలా సార్లు చెప్పాను. సహోదరుడు నెవిల్ ను నేను ప్రేమించుదును. ఇది, మొదటిగా, అతడొక వేదపండితుడు. మొదటి విషయమేదనగా, అతడొక దేవుని బిడ్డయైయున్నాడు. తర్వాత విషయం ఏమిటంటే, అతడు ప్రతీ దినం ఒకటేరీతిగా ఉంటాడు. నాకు అతడు చాలా ఏండ్లుగా తెలుసు. అతను ఎన్నడూ, రవ్వంతైనా మారలేదు. అతడు ఇంకనూ ప్రభువైన యేసు యొక్క సేవకుడైన, ఆర్మన్ నెవిల్ గానే ఉన్నాడు. మరియు అతడు...

131 వచ్చి, రోగుల కొరకు, ప్రార్థించడానికి, అతని కార్యక్రమములో, మాకు సమయము కలిగించగలడేమోనని అడగటానికి గడిచిన రాత్రి నేను ఫోను చేసాను. మీకు తెలుసు కదా, ఈ ఉదయము, కొందరు వచ్చుచుండిరి. మరియు అతని దీనమైన భార్య ఫోను ఎత్తినది, మరియు దాని గూర్చి, ఆ వెనుక, నేను నా భార్యతో మాట్లాడుచుంటిని.

132 మరియు అతని ప్రియమైన భార్య మరియు అతని కుటుంబము కొరకు మేము దేవునికి ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. అది చాలా బాగుంది. ఒక సేవకుడు మరియు అతని భార్య ఆ విధంగా, మాధుర్యముగా మరియు దీనముగా కొనసాగుటను మీరు చూసినప్పుడు, అది సంఘమును అంతే శ్రేష్ఠముగా నడిపిస్తుంది. రోజులు గడుస్తున్నా కొద్ది అది మాధుర్యముగా ఉంటుంది.

133 మీరు మీ హృదయపూర్వకంగా ఆయనను ప్రేమిస్తున్నారా? మంచిది. యేసూ నామమును నీతో తీసుకొనిపొమ్ము, అని మనం పాడుకునే ఒక వీడ్కోలు పాటను మనం కలిగియున్నాము. మరియు సహోదరీ, దానిని పుస్తకములో నీవు కలిగియున్నయెడల, మాకు ఆ చిన్న రాగమును అందివ్వుము. మరియు మనము మన వీడ్కోలు పాటను పాడెదము. మరియు మనము మొదటి వచనమును పాడునప్పుడు, మనము తిరిగి, ఒకరితోనొకరము కరచాలనము చేయగోరుచున్నాము. మంచిది. మాకు ఆ రాగమును ఇవ్వుము.

...యేసు నామమును నీతో,
శ్రమలో మరియు దుఃఖములోనున్న బిడ్డా;
అది నీకు ఆదరణను మరియు సంతోషమును ఇచ్చును,
నీవు వెళ్ళు ప్రతి చోటుకు దానిని తీసుకొనివెళ్ళుము.

శ్రేష్ఠమౌ నామము, ఓ ఎంత మాధుర్యము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
(సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును.)
శ్రేష్ఠమౌ నామము, ఓ ఎంత మాధుర్యము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

ఇప్పుడు ఈ వచనాన్ని మనము తీసుకుందాము:

యేసు నామమున తలవంచుచున్నాము,
ఆయన పాదముల నొద్ద సాగిలపడుచున్నాము,
పరలోకములో రాజులకు రాజైన ఆయనకు మనము కిరీటము ధరింపజేయుదుము,
అది మన ప్రయాణము పూర్తియైనప్పుడు. (అది అద్భుతంగా ఉండదా?)

శ్రేష్ఠమౌ...(శ్రేష్ఠమౌ నామము!) ఓ ఎంత మాధుర్యము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
శ్రేష్ఠమౌ నామము, (శ్రేష్ఠమౌ నామము!) ఓ ఎంత మాధుర్యము!
భూలోక నిరీక్షణ మరియు ఆనందము...

134 *కుటుంబ ప్రార్థనను మరువకండి,* అని మనం ఇదివరకు పాడుకునే మన చిన్న పాట ఎంతమందికి గుర్తున్నది? మీకది గుర్తున్నదా? నాకు తెలియదు... తెల్మా, నీకది ఆ రాగము, నీకు తెలుసా, లేదా తెలియదా? మనం ఒకసారి దానిని ప్రయత్నించుదాము. మీకది గుర్తులేదా? మనం...బహుశా నేను మీతో పాటు దానిని ఒకసారి ప్రయత్నిస్తాను.

కుటుంబ ప్రార్థనను మరచిపోవద్దు,
యేసు మిమ్మల్ని అక్కడ కలుసుకొనగోరుచున్నాడు;
ఆయన మీ ప్రతీ విషయమై శ్రద్ధ వహిస్తాడు,
ఓ, కుటుంబ ప్రార్థనను మరచిపోవద్దు.

135 ఎంతమంది కుటుంబ ప్రార్థనలు కలిగియున్నారు? అది మంచిది. మనం మరలా దానిని ప్రయత్నించుదాము. నేను మరలా ఇక్కడ దానిని తీసుకుంటాను. నేను దానిని ఇష్టపడుదును. ఇప్పుడు అందరమూ కలిసి:

వద్దు—వద్దు కుటుంబ ప్రార్థనను మరచిపోవద్దు,
యేసు మిమ్మల్ని అక్కడ కలుసుకొనగోరుచున్నాడు;
ఆయన మీ ప్రతీ విషయమై శ్రద్ధ వహిస్తాడు,
ఓ, కుటుంబ ప్రార్థనను మరచిపోవద్దు.

136 ఓ ప్రభువా, వారు పౌలు యొక్క శరీరము నుండి, చేతిరుమాళ్ళను లేదా వస్త్రములను తీసుకెళ్ళిరనియు, మరియు అపవిత్రాత్మలు ప్రజల నుండి వెళ్ళిపోయినవనియు, మరియు రోగములు స్వస్థపరచబడెననియు, లేఖనములలో వ్రాయబడియున్నది. ఓ ప్రభువా, అవసరతలో మరియు అనారోగ్యముతో ఉన్నవారికి నేను వాటిని పంపుచుండగా, ఈ రాత్రి, వీటి విషయములో కూడా, అట్లే, చూపించబడవలెనని, మేము ప్రార్థించుచున్నాము. ఇది జరగాలని ఆశిస్తూ మరియు వేచియుంటున్నవారు, బయట ఎక్కడో దేశములలో ఎవరో ఉన్నారు. తండ్రీ, నీ కుమారుడైన, యేసు నామములో నీవు దీనిని అనుగ్రహించెదవని, నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

137 ఇప్పుడు మన తలలు వంచియుండగా, చర్చ్ ఆఫ్ గాడ్ నుండియైన, మన అత్యంత ప్రశస్తమైన స్మిత్ సహోదరిని, నేను అడుగబోవుచున్నాను, సరిగ్గా మన

నెవిల్ సహోదరుని వలె, ఇతను, దేవుని యొక్క విశ్వాసనీయమైన, నమ్మకమైన సేవకుడని మనము కనుగొన్నాము, రానున్న ఈ వారమంతా కొనసాగుటకు, మీపై ఆశీర్వాదములను కోరవలెనని నేను అతణ్ణి అడుగబోవుచున్నాను. మేము మరలా మిమ్మల్ని కలుసుకొను వరకు, దేవుడు మిమ్మల్ని దీవించుగాక.

138 సహోదరుడా స్మిత్. [సహోదరుడు స్మిత్ ప్రార్థించుచుండెను—సంపా.] అవును, ప్రభువా. దానిని అనుగ్రహించండి, ప్రభువా. అవును. అవును. అవును. అవును. ఆమేన్.

139 ఒకరితో ఒకరు కరచాలనం చేయండి. తిరిగి మరలా, ఈ ఆలయానికి స్వాగతం. దేవుడు మిమ్మల్ని దీవించును.

**ఈయన ఎవరు?** TEL59-0510E

(Who Is This?)

ఈ వర్తమానము సహోదరుడు విల్లియం మారియన్ బ్రెన్‌హాం గారి ద్వారా మొట్టమొదటగా ఆంగ్ల భాషలో, 1959, మే 10వ తేదీన, అమెరికా దేశం, ఇండియానా, జఫర్సన్విల్ పట్టణంలో, ఆదివారం సాయంత్రం, మాతృ దినోత్సవంనాడు, బ్రెన్హామ్ ఆలయము నందు ప్రసంగించబడినది, మరియు ఇది అయస్కాంతపు టేపు రికార్డింగ్ నుండి తీయబడి, ఆంగ్ల భాషలోకి ఉన్నది ఉన్నట్లుగానే ముద్రించబడినది. ఈ యొక్క తెలుగు తర్జుమా అనేది వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి ద్వారా ముద్రించబడి, పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2022 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org